



# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 23, సెప్టెంబర్ 2025


# జీఎస్టీ తగ్గినా.. యధావిధిగా వడ్డీ బాదుడు..?




అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- వస్తువులపై జీఎస్టి తగ్గింపుతో ప్రజలకు కొంత ఉపశమనం లభించినప్పటికీ ఇన్స్టాల్ మెంట్ పై కొనుగోలు చేసే వస్తువులపై వడ్డీ భారం మాత్రం తగ్గే అవకాశం కనిపించడం లేదు. వస్తువ విలువ తగ్గింది జీఎస్టి రూపం లోనే కానీ వడ్డీ రూపంలో కాదని సగటు మధ్య తరగతి కుటుంబాలు వాపోతున్నాయి.

2 లో..

# బెదిరింపుల లేఖ బూటకం

- -విప్లవ లేఖతో సంబంధం లేదన్న అన్నలు
- -మావోల పేరు వాడుతున్నారని మండిపాటు
- -లచ్చన్న పేరుతో లేఖ విడుదల
- -ఎందుకు ఈ గందరగోళం?
- -ఏది నిజం...... ఏది అబద్ధం?



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- విప్లవ పేరిట వెలువడిన బెదిరింపు లేఖ ఓ బూటకమని ఆ లేఖతో తమకేమీ సంబంధం లేదు అంటూ మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ పేరిట మరో లేఖ విడుదలైంది.... అయితే ప్రస్తుతం ఈ రెండు లేఖలు ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయని చెప్పాలి!

2 లో..

## వైభవంగా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు



# లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- రఘునాథపాలెం మండలం లచ్చిరాం తాండ లో పర్యటించి వంతెన, రోడ్డు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**రఘునాథపాలెం, సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్- 22:** లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా గ్రామంలో సోమవారం మంత్రి పర్యటించి, 2.15 కోట్ల రూపాయలతో లచ్చిరాం తాండ నుండి ఈర్లపూడి



2 లో..

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

- డీఎస్పీ రెహమాన్
- ఎదురుగడ్డలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం
- అక్రమంగా నిల్వ చేసిన 128 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం
- 100 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలు, రూ.20 వేల మద్యం సీజ్






2 లో..

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్న్యూస్)- లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ

# బెదిరింపుల లేఖ బూటకం



వారం రోజుల క్రితం మావోయిస్టు పార్టీ విప్లవ పేరిట విడుదలైన లేఖలో కొంతమంది రాజకీయ నాయకులను ఓ విలేఖరి పేర్లు ప్రస్తావిస్తూ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. కట్ చేస్తే మళ్లీ ఈసారి మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ లచ్చన్న పేరిట మరో లేక విడుదల చేసింది! గతంలో వచ్చిన లేఖతో తమకేమీ సంబంధం లేదంటూ ఈ లేఖలు పేర్కొన్నారు.....ప్రస్తుతం ఈ రెండు లేఖలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.. అసలు మావోయిస్టులే ఈ లేఖలు విడుదల చేస్తున్నారా? లేక వారి పేరుతో ఎవరైనా తమ స్వలాభం కోసం ఈ లేఖలు విడుదల చేస్తున్నారా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి..వరుస లేఖల ప్రహసనంతో అటు ప్రజలు ఇటు పోలీస్ శాఖ గందరగోళానికి గురయ్యే పరిస్థితి నెలకొంది.విప్లవ పేరుతో విడుదలైన లేఖ నిజమే అనుకుంటే ఎవరి జోలికి వెళ్ళకుండా తమపని తాము చేసుకుంటున్న సౌమ్యుల పేర్లు కూడా అందులో రాయడం,ఎక్కువ మంది ఇసుక వ్యాపారుల పేర్లనే లేఖలో ప్రస్తావించడం వారిని భయపెట్టి ప్రయోజనం పొందడానికేననే అనుమానాలకు దారితీస్తోంది.గత శుక్రవారం విడుదలైన ఈ లేఖ బూటకమని పేర్కొంటూ సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి లచ్చన్న పేరుతో మరొక లేఖ విడుదల కావడం కొంత గందరగోళాన్ని సృష్టించిందని చెప్పవచ్చు.

**-ఏది నిజం... ఏది అబద్ధం**

మావోయిస్టు పేరిట విడుదలైన రెండు లేఖలు ఏది నిజం ఏది అబద్ధం తెలియాల్సి ఉంది.అయితే ఈ విషయం అంత తేలికగా తేలేటట్లు కనబడడం లేదు ఎందుకంటే వరస ఎదురుదెబ్బలతో మావోయిస్టు పార్టీ తీవ్ర నైరాశ్యంలో ఉన్నారని చెప్పాలి.మరోవైపు ఈనెల 21 నుంచి మావోయిస్టు పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలకు పిలుపునిచ్చింది! ఈ నేపథ్యంలో వరుస లేఖలు కలకలం సృష్టిస్తున్నాయి.....విప్లవ,లచ్చన్న లేఖల్లో ఏది నిజమో ఏది అబద్దమో తెలియక తలలు పట్టుకుంటున్నారు.ఈ లేఖల విషయమై మావోయిస్టు పార్టీ పై నాయకత్వం స్పందిస్తే తప్ప స్పష్టత వచ్చే అవకాశం కనబడడం లేదు.

**-స్పష్టత లేకుండా సంచలన వార్తలా?**

విప్లవ పేరుతో వచ్చిన లేఖను కొన్ని పత్రికలు (సూర్య కాదు),న్యూస్ ఛానళ్ళు సంచలనం వార్తలంటూ ప్రచురించడం లేఖలో పేర్కొన్న వారి కుటుంబాలతో పాటు ప్రజలను కూడా తీవ్ర భయాందోళనలకు గురి చేసింది.గతంలో భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్ ఉండేవారు.కార్యదర్శిని మార్చినట్టు ఎలాంటి సమాచారమూ ఇంతవరకూ లేదు. స్పష్టత లేకుండానే కొన్ని ఛానళ్ళు ప్రజాదరణ కలిగిన నాయకుడు కొటేరు శ్రీనివాస రెడ్డి ఫోటో ను పదేపదే చూపిస్తూ వార్తలు ప్రసారం చేయడం పట్ల ప్రజలలో వ్యతిరేకత వ్యక్తమయ్యింది.కేవలం టిఆర్పి రేటింగ్ పెంచుకోవడానికిఎటువంటి స్పష్టత లేకుండా వార్తలను ప్రచురించడం, ప్రసారం చేయడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు.పత్రికలు ప్రజా హితంగా ఉండాలి కానీ గజిబిజి వార్తలతో గందరగోళాన్ని సృష్టించేవిగా ఉండొద్దని ప్రజలు అంటున్నారు.ప్రస్తుతం బికెఎఎస్ఆర్ కమిటీ పేరుతో కార్యదర్శిగా విప్లవ,లచ్చన్న అంటూ వేరు వేరు లేఖలు విడుదలవడం అయోమయానికి గురిచేస్తోంది.ఈ సస్పెన్స్ కు తెర వీడెదెన్నడోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

రెహమాన్ ఆధ్వర్యంలో నలుగురు సీఐల నేతృత్వంలో సోమవారం ఎదురుగడ్డను జల్లెడ పట్టారు.ఈ సందర్భంగా గ్రామంలో విస్తృతంగా సోదాలు చేపట్టిన పోలీసులు సుమారు 250 ఇళ్లను తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని 100 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలు సీజ్ చేశారు. అదేవిధంగా అక్రమంగా నిల్వ చేసిన రూ.20వేలు విలువైన మద్యంను స్వాధీనం చేసుకుని 5 మందిపై కేసులు నమోదు చేశారు. 128 గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసిన కనకరాజు అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. సుమారు రూ 2వేలు విలువైన గుట్కా ప్యాకెట్లును కూడా సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. అనంతరం ప్రజలతో సమావేశమై డిఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై ఎవరైనా సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మట్కా, జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, రోడ్డు భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ఆపద సమయంలో వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీస్ సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఎస్సైలు రమణా రెడ్డి, భాదవత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం సూర్య బ్యూరో న్యూస్**

బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం రెండోరోజు కలెక్టరేట్ లో సంక్షేమ శాఖలచే అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు .

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ శాఖ ఆర్సిఓ అరుణకుమారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా భాధ్యతలు స్వీకరించిన రామానుజం

**ఖమ్మం సూర్య బ్యూరో న్యూస్**



ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బి.రామానుజం సోమవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

## జీఎస్టీ తగ్గినా.. యధావిధిగా వడ్డీ బాదుడు..?

ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రానిక్స్, మొబైల్స్, ఫర్నిచర్ వగైరా ఇతర సామాన్లు ఎక్కువ శాతం ఇన్స్టాల్మెంట్ పద్ధతిలోనే కొనుగోలుకి వినియోగదారుడు ఎక్కువ మొగ్గు చూపుతున్నసమయంలో వస్తువు రేట్లలో జీఎస్టీ తగ్గింపు వల్ల మార్పులు వచ్చినప్పటికీ వడ్డీ రేట్లు మాత్రం ఎటువంటి మార్పు కనపడే అవకాశం లేదు. జీఎస్టీ తగ్గిన పరిమాణాన్ని బట్టి వడ్డీ రేట్లు పెంచే యోచన ఉందో లేదో వేచి చూడక తప్పే పరిస్థితి కనపడటం లేదు. ఒకవేళ ఇప్పటికే మార్కెట్లో మిగిలి ఉన్న వస్తువులకు కొత్త జిఎస్టి వర్తిస్తే వడ్డీ రేట్లు పెరిగే అవకాశం అయితే కచ్చితంగా కనిపిస్తూనే ఉంది. గతంలో జీఎస్టీ పెరిగింది కాబట్టి వస్తువులు ఖరీదు అయ్యేవి ఇప్పుడు జీఎస్టీ తగ్గింది కానీ వడ్డీ రేట్లు తగ్గకపోవడంతో వాయిదాలపై వస్తువులు తీసుకునే వారికి మాత్రం భారం పడే అవకాశం లేకపోలేదు. ఇదే కాకుండా ఇఎంఐ వడ్డీ విధానం, వాయిదా రుణం వడ్డీ పై కూడా నియంత్రణ అవసరమని పలువురు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రైవేటు సెక్టార్లు అయితే వడ్డీ నిర్ణయం ఇక్కడ ఆఫీసులకు లేకపోగా వడ్డీ నిర్ణయం అనేదివారి హెడ్ ఆఫీసులకు అనుసంధానంగా ఉంటుంది. వారి వారి యాప్ ద్వారా వినియోగదారుడు వివరాలు తీసుకొని ఆ వివరాలు అనుసంధానం చేస్తూ యాప్ సిస్టమే వడ్డీ నిర్ణయించే పరిస్థితి వ్యాపారానికి అనుకూలంగా ఉంది.దీనివల్ల నష్టపోయేది సగటు సామాన్య ప్రజానీకమే.

## లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి



వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు నిర్మాణం, 80 లక్షల రూపాయలతో లచ్చిరాం తండా నుండి దోనబండ మధ్య వంతెన నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి, కూరగాయలు వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాధపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి అన్నారు.గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రెండో విడతలో రేకుల ఇండ్లలో ఉంటున్న వారికి, మూడవ విడతలో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వనున్నట్లు, ఎవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. గ్రామంలో విద్యుత్ లైన్ల షిప్టింగ్ కు అవకాశాలు పరిశీలించాలని మంత్రి విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మట్టి కి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటూ, ఆర్వోఎఫార్ పట్టాలు పొందిన వారిని అధికారులు ఇబ్బంది పెట్టొద్దన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పామాయిల్ సాగులో ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి, రైతులకు చేస్తున్న మార్గదర్శనంను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, విద్యుత్ శాఖ డిఇ రామారావు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మంచినీటి సమస్యను పరిష్కరించండి

- శాసనసభ్యులు జారే ఆదినారాయణకి వినతిపత్రం
- సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన శాసనసభ్యులు



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు తాగేందుకు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని పాఠశాలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ ను బిజెపి పార్టీ జిల్లా నాయకులు భోగి కృష్ణయ్య కోరారు. సోమవారం చంద్రుగొండ మండల పర్యటనలో ఉన్న శాసనసభ్యుడిని భోగి కృష్ణయ్య, కలిసి పాఠశాలలో ఉన్న మంచి నీటి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 320 మంది విద్యార్థులు, 30 మంది ఉపాధ్యాయులు, ఉన్నారని వీరందరికి పాఠశాలలో మినరల్ వాటర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొంతమంది విద్యార్థులు ఇళ్ల వద్ద నుంచి నీళ్లు తీసుకువస్తున్న, అవి కూడా సరిపోక కలుషిత నీరు తాగుతున్నారని తద్వారా దగ్గు, జలుబు, జ్వరం, వంటి వ్యాధులు వస్తున్నాయన్నారు. కావున పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్ ను వెంటనే మరమ్మత్తులు చేయించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచినీటిని అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు దసరా సెలవులు ముగిసేలోపు మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరకాల రవీందర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆత్మచైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన పేట కాంగ్రెస్ నాయకులు



అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వరావుపేట పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్ర రావు కి తెలంగాణ ప్రభుత్వం ఆత్మ చైర్మన్ గా నియమించిన తరువాత ఆయన హైదరాబాద్ పర్యటన ముగించుకొని అశ్వరావుపేట చేరుకోగా అశ్వరావుపేట మండల యువ నాయకుడు దండా బత్తుల నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన అనుభవం సేవలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు తుమ్మారాంబాబు, మోహన్ రావు పాల్గొన్నారు.

## నేలకొరిగిన మొక్కజొన్న పంటలపై క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారి ఏవో అనిల్ కుమార్, ఏఈఓ లు వంశీ, విజయ్ వంశీలు సోమవారం నేరుగా పంటల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రభావిత గ్రామాలను సందర్శించి మొక్కజొన్న పంటలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తదనంతరం నేరుగా రైతులతో మాట్లాడి పంటల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్నారు. పంట నష్ట వివరాలు తెలుసుకొని పై స్థాయి అధికారులకు తెలుపుతామన్నారు. వర్షం కారణంగా నేల తడిసిపోవడం, మొక్కలు కుళ్ళిపోవడం వలన దిగుబడి తగ్గే అవకాశం ఉందని వారు వివరించారు. రైతులు తక్షణం అనుసరించవలసిన పంట సంరక్షణ చర్యలపై రైతులకు సూచనలు అందించారు.

## పాండురంగాపురం గ్రామ సమస్యలపై వినతిపత్రం సమర్పణ



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-పాండురంగాపురం యువత ఆధ్వర్యంలో గ్రామంలోని పలు సమస్యలపై సోమవారం వినతిపత్రాన్ని జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అధికారికి సమర్పించారు.కేటీపీఎస్ ప్రభావిత ప్రాంతంలో ఉన్నప్పటికీ, తమ గ్రామాన్ని జాబితా నుండి తొలగించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు,క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.అలాగే గ్రామంలో సీసీ రోడ్లు లేకపోవడం,సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. తుమ్మలచెరువు రహదారి విస్తరణ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన,ఉద్యోగ అవకాశాలపై కూడా వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేశ్, ఎర్రగడ్డ ప్రభాకర్,ఎం.వెంకటేశ్,వి.రాకేష్, ఎం.అబి, పి.నరేష్ రాజు, పి. రాంబాబు, సత్యం, ఎం.రమేశ్, పాల్గొన్నారు.

## ఖమ్మం ఓపెన్ టెన్నిస్ జూనియర్స్ లో సత్తా చాటిన పాల్వంచ టెన్నిస్ క్రీడాకారులు




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ఆదివారం నిర్వహించిన ఓపెన్ టెన్నిస్ క్రీడలలో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ పాల్వంచ (ఏటీపీ) కు చెందిన యువన్ సాయి, ప్రీతి ప్రజ్వల, ప్రవస్తి ,భాను శ్రీ, హిద్రిత్, జైదీప్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్ల మధ్య ,జరిగిన పోటీలలో 10+ 12+,14+లలో బాలురుల యువన్ సాయి, రిషి, ఆర్యన్ విభాగంలో విజేతలుగాను , మరియు10ం 12ం,14ంలలో ఆర్యన్, యువన్ సాయి, రిషి. రన్నర్స్ గా నిలిచారు. 12+,14+లలో బాలికల విభాగంలో ప్రవర్తి, ప్రీతి ప్రజ్వ, విజేతలుగాను 10+, 12+,14+లలో బాలికల శాన్వి, భాను శ్రీ, ప్రీతి ప్రజ్వలు విభాగంలో రన్నర్ గాను నిలిచారు. ఈ సందర్భంగా ఖమ్మం అసోసియేషన్ ట్రెజరరీ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మొదటిసారి మా అకాడమీ ద్వారా నిర్వహించిన పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి టెన్నిస్ అభిమానులు పాల్గొనడం మాకు సంతోషంగా అనిపించింది. గత సంవత్సర కాలం నుండి నిర్వహించాలనుకుంటున్న టెన్నిస్ క్రీడలకు ఈ దసరా కానుకగా ఏర్పాటు చేయడం మాకు ఎంతో సంతృప్తిగా ఉందని తెలిపారు. అదేవిధంగా పాల్వంచ నుండి ఇంతటి గట్టి పోటీదారులు రావడం, మాకు ఎంతో ఆనందం కలిగించిందని తెలిపారు. ఏటీపీ క్రీడాకారులు ఒక్కొక్కరిలో ఒక్కొక్క నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. ఏటీపీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంత మంచి క్రీడాకారులను అందిస్తున్న కోచులకు, వారి వెంట ఉండి నడిపిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టెన్నిస్ అసోసియేషన్ ట్రెజరర్ కామపాటి సత్యనారాయణ, డాక్టర్ రాజశేఖర్, రమేష్ , సుధాకర్ ,ఖమ్మం కోచ్ కైలాస, అసిస్టెంట్ కోచ్ రామ్ రాయల్ , దినేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు బిల్డింగ్ వర్కర్స్ తోనే స్థానిక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేయాలి

### -సీఐటీయు డిమాండ్

ఇల్లందుఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-స్థానిక పెట్రోల్ బంక్ బిల్డింగ్ అడ్డా పై బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను స్థానిక బిల్డింగ్ వర్కర్స్ వారిచే నిర్మించాలని డిమాండ్ చేశారు.యూనియన్ మండల అధ్యక్షులు తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సభలో సీఐటీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ను నిర్వీర్యం చేసేందుకు నడుం బిగించిందనీ అందుకే జీ ఓ 12ను తెచ్చి వెల్ఫర్ బోర్డు లో క్లైములు కొరకు ప్రైవేటు ఇన్స్యూరెన్స్‌లకు అప్పగించి రూ 346కోట్లు ఇచ్చిందని, ప్రభుత్వమే ఇన్స్యూరెన్స్ ను నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన రూ 346 కోట్లు తిరిగి వెల్ఫర్ బోర్డు లో జమ చేయాలని,సి ఎస్ సి సంస్థ ద్వారా నిర్వహించే హెల్త్ టెస్టు లను రద్దు చేయాలని కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములకు వెంటనే నిధులు విడుదల చేయాలని, జీఓ 12ను సవరించి వెల్ఫర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని, వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరపాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మహమూద్ సత్యనారాయణ కోరి,ఎడ్ల రమేష్, యాకుబ్ పాషా,సాయిలు, అడ్డా కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రుల వేడుకలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాటు వద్ద సోమవారం దుర్గాదేవి విగ్రహాన్ని ప్రత్యేక మండపంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడపడుచులకు చీరలు పంపిణీ

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని మర్కోడు రామాలయం బతుకమ్మ ఆడపడుచులకు దసరా పండుగను పురస్కరించుకుని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసచారి రాధిక దంపతులు ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో మహిళలకు 50 చీరలు పంపిణీ చేశారు.



# జాతీయ రహదారుల నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియ

-దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి చేయాలి
- జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)–
జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, నేషనల్ హైవేస్ డి ఈ శైలజ ఈ వీడియో కాన్ఫిరెన్సులో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారని వివరించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారన్నారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారన్నారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నట్లు తెలియజేసారు.

# సింగరేణి కార్మికులు ఉహించిందే జరిగింది

- మరోసారి సింగరేణి కార్మికులను దగా చేసిన రేవంత్ ప్రభుత్వం



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కార్మికులు ఊహించిన విధంగానే యజమాన్యం 2024–25 వ సంవత్సరంలో కార్మికుల కష్టాన్ని దోచుకుందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్ హుస్సేన్ అన్నారు. 69.01 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తీసుకువచ్చిన సింగరెణి ఉద్యోగులకు 6 వేల కోట్ల నికర లాభాలు వస్తాయని చెప్పడం జరిగిందనీ, ఈరోజు చెప్పినటువంటి విషయం చూస్తే ఒక్కో కార్మికునికి రూ 2 లక్షలు వస్తున్నాయంటె రూ 819 కోట్లని మాత్రమే 34% శాతంగా ప్రకటిస్తున్నారనీ టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎండి జాఫర్ హుస్సేన్ అన్నారు. అంటే గత సంవత్సరం లాగానే 2360 కోట్ల లాభాలు చూపించారని,నికర లాభాలు 6394 కోట్లు అనుకుంటే మళ్లీ 4034 కోట్లు సంస్థ అభివృద్ధి కోసం అని పక్కన పెట్టారనీ అన్నారు. రూ 6394 కోట్లు లాభాలు అనుకుంటే దానిపైన రూ 819 కోట్లను కార్మికులకు పంచితే 12.8 పర్సంట్ ఇస్తున్నారనీ, కార్మికులు ఇప్పటికైన తెలుసుకోవాలనీ కోరారు. మళ్లీ ఒకసారి సింగరేణి కార్మికులను మోసం చేస్తు మభ్యపెడుతూ కార్మికుల కష్టార్జితాన్ని దోచుకున్నరనీ అన్నారు. ఇంత దారుణంగా కార్మికులను మోసం చేస్తూ కార్మికుల సొమ్మును పక్కదారి పట్టిస్తూ సంస్థ అభివృద్ధి పేరిట వందల వేల కోట్లను దోచుకుంటున్న ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందనీ జాఫర్ హుస్సేన్ పేర్కొన్నారు.

# ఆదివాసుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



భద్రాచలం ఆర్‌సి/దుమ్ముగూడెం, సూర్య(మేజర్‌న్యూస్) –
తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టిఏజిఎస్) ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ఆదివాసి సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలు అరికట్టాలని ములకపాడు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిఏజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఆదివాసి రైతులు భూభారతి. వారసత్వ పట్టాలు కోసం దరఖాస్తులు పెట్టి నెలలు గడుస్తున్నా భూమి సమస్య పరిష్కారం కావట్లేదని దరఖాస్తు పెట్టిన రైతులు చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తక్షణమే భూమి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ శాఖ అధికారులు డబ్బులు ఇస్తేనే మీ పట్టా పాస్ బుక్కులు ,రేషన్ కార్డులు ఇంకా ఇతర ఏ సమస్య అవ్వాలన్నా డబ్బులు ఇస్తేనే పని అవుతుందని చెబుతూ చెప్పులు అరిగేదాకా ఆఫీసుల చుట్టూ తిప్పిస్తున్నారని ఆ సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మార్వో దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. ఆదివాసులకు ఏ అన్యాయం జరగకుండా సమస్యల పరిష్కరించాలని జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు వేలాది మంది ఉన్నతమైన చదువులు చదువుకొని ఖాళీగా ఉన్నారని వారికి ఉద్యోగ ఉపాధిఅవకాశాలు కల్పించాలని అన్నారు, ఎమ్మార్వో మాట్లాడుతూ మీరు ఇచ్చిన అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని ఏదైతే మా రెవిన్యూ శాఖలో అవినీతి ఆరోపణలు వచ్చాయో మీ దృష్టికి



వస్తే నాకు చెబితే వెంటనే వాళ్ళని సస్పెండ్ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఏజిఎస్ జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు. మండల ప్రధాన కార్యదర్శి కంగాల రాంబాబు, మండల నాయకులు తోడం తిరుపతిరావు. సరియం, కోటేశ్వరరావు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య, ఐద్వా జిల్లా నాయకురాలు కొరస చిలకమ్మ, మీడియం జయ, సిఐటియు మండల నాయకులు కొమరం చంటి, కల్లూరి శీను, పాయం హరిబాబు, బొల్లి సత్యనారాయణ, ఎలమంచి శీను, బాబు కారం, బాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ క్రీడా పోటీలలో విజేతలుగా ఇల్లందు క్రీడా కారులు



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ రిజినల్ లెవెల్ లోభాగంగా ఇల్లందు, మణుగూరు ఏరియా చెస్, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు మణుగూరు ఏరియాలోని భద్రాద్రి స్టేడియంలో జరిగాయి. ఈ పోటీలలో ఇల్లందు ఏరియా క్రీడా కారులు క్యారమ్స్ సింగిల్స్ లలో కలవల వెంకటేశ్వర్లు, డబ్బుల్స్ లలో సతీష్ కుమార్ విజయ్ కుమార్, టేబుల్ టెన్నిస్ వెట్రన్‌లలో జాకీర్ హుస్సేన్ సింగిల్స్‌లలో విజయ్, షటిల్ వెట్రన్స్‌లో బోడ నాగేశ్వరరావు, ఆనంద్ గెలుపొందారు. వీరు మళ్ళీ కంపెనీ లెవెల్లో జరగబోయే ఆటలలో ఆడవాసి ఉంటుందని స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ అన్నారు. ప్రతి ఏడాది సింగరేణిలో ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నదని ప్రతి క్రీడాకారుడు ఉద్యోగం తోపాటు ఆటలలో పాల్గొని తమలోని ప్రతిభను చాటాలని అలాగే క్రీడలలో ఇల్లందు ఏరియాను కోల్ ఇండియా స్థాయిలో నిలపెట్టి రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, పర్చేస్ అధికారి దిలీప్ కుమార్, గౌరవ కార్యదర్శి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, క్రీడా సమన్వయ కర్త కాలవల వెంకటేశ్వర్లు, జనరల్ కెప్టన్ దాట్ల శ్రీకాంత్, ఇతర క్రీడ కారులకు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంతో సిపిఐ నాయకుడు వల్లపిన్ని సత్యనారాయణ మృతి

-నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరేంద్ర కుమార్
-సంతాపం ప్రకటించిన జూలూరుపాడు సిపిఐ మండల సమితి





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–
మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు వల్లపిన్ని సత్యనారాయణ సోమవారం ఉదయం ఇంటి వద్ద సంభవించిన విద్యుత్ ప్రమాదంలో మరణించారు. ఆయన మరణించిన సమాచారం తెలిసిన సిపిఐ జులూరుపాడు మండల సమితి నాయకులు కొత్తూరు లోని సత్యనారాయణ నివాసానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి సంతాపం ప్రకటించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ పార్టీ నిర్మాణాభివృద్ధి కొరకు కృషి చేసారని పేర్కొన్నారు. తమ పార్టీ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆయన మరణం ఈ ప్రాంత ఉద్యమాలకు తీరనిలోటని,వారి కుటుంబ సభ్యులకు మండల పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు. సత్యనారాయణ కుటుంబానికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని నరేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యల్లంకి కృష్ణయ్య, సీపీఐ నాయకులు యల్లంకి మధు, గార్లపాటి వీరభద్రం, యాస రోశయ్య, ఊడల సుధా, కొమ్ము రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో కొలువుదీరిన కనకదుర్గమ్మ అమ్మవారు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో మహాశక్తి కనకదుర్గమ్మ అమ్మవారు మండపంలో కొలువుదీరారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమ్మవారి విగ్రహాన్ని డప్పు చప్పులతో ఊరేగింపుగా తీసుకొచ్చి మండపంలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలు దయాకర్ చారి లక్ష్మీ ప్రసన్న దంపతులు,భవాని సేవ దీక్షపరులు మాలధారణ సాయికిరణ్,రాము, లక్ష్మీ ప్రసన్న ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గం ప్రజలందరికీ దేవీ నవరాత్రి శుభాకాంక్షలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



దసరా నవరాత్రులు ప్రారంభమైన సందర్భ ంగా పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జి.మోహన్ పాలేరు నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. "శక్తి స్వరూపిణి దుర్గా మాత అందరికీ ఆనందం, శ్రేయస్సు, ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు .

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### -ప్రెస్ క్లబ్ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు బాలస్వామి, వినోద్

**మధిర సూర్య మేజర్ న్యూస్**



మధిర: జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తావని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి చేకూరి వినోద్ అన్నారు. సోమవారం స్థానిక అభిరామ్ టవర్స్ లో ప్రధాన ప్రెస్ క్లబ్ సమావేశం గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలస్వామి, వినోద్ మాట్లాడుతూ మధిర ప్రాంతంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం సబ్సిడీతో ఉచిత విద్య అందించేందుకు సంబంధిత యాజమాన్యాలతో మాట్లాడటం జరిగిందన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు మధిర ప్రాంతంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో ఉచిత వైద్యాన్ని అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై బెదిరింపులకి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. నకిలీ విలేకరులు ప్రెస్ పేరుతో అధికారులను, వ్యాపారులను బెదిరిస్తే తమ దృష్టికి తీసుకొస్తే తక్షణం అటువంటి వారిపై

## జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడల్లో సత్తా చాటుతున్న హాసిని

**ఖమ్మం సూర్య న్యూస్:**



ఖమ్మం నగరం గుట్టల బజార్ కి చెందిన జె.డి హాసిని రాష్ట్ర, జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో తన సత్తా చాటుతూ అనేక పోటీలలో విజేతగా నిలుస్తూ బహుమతులు అందుకుంటుంది. గుట్టల బజార్ కు చెందిన ప్రముఖ విద్యా దాత, రిటైర్డ్ హెడ్మాస్టర్ జీడి గోపాల్ రావు ముని మనవరాలు అయిన జీడి హాసిని వాలీబాల్ క్రీడల్లో రికార్డుల మోత మోగిస్తుంది. స్కూల్ గేమ్స్ పెరిడేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే వాలీబాల్ జాతి స్థాయి పోటీలలో వరుసగా మూడుసార్లు ఎంపికై అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. స్థానిక హార్వెస్ట్ పాఠశాలలో ప్లస్ వన్ చదువుతున్న హాసిని తన తండ్రి జీడి ఉపేందర్ ప్రోత్సాహంతో చిన్నతనం నుండే క్రీడలలో ప్రతిభ చూపటం గుర్తించిన సర్దార్ పటేల్ స్టేడియంలోని వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ తన వద్ద శిక్షణ ఇస్తూ మండల స్థాయి, జిల్లా, రాష్ట్రస్థాయిలో అంచ అంచెలుగా జాతీయ స్థాయికి రాణించేందుకు తీర్చిదిద్దారు. 2023 లో నిర్వహించిన అండర్ 14 జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్య వహించింది. 2024 లోను అండర్ 14 జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొని, ముచ్చటగా మూడోసారి 2025 అండర్ 15 జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్య వహించిన హాసినినీ ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖులు ఆమే మరెన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదిస్తూ అభినందిస్తున్నారు.

## మేమున్నంతకాలం సేవలను కొనసాగిస్తాం...

**-చదువుతో దేన్నైనా సాధించగలం.**
**-డాక్టర్ మట్టా దయానంద్ ,-లక్ష్య సాధనకు ఆత్మస్థైర్యం అవసరం.**
**- సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగం.**
**-ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, దుస్తులు పంపిణి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**






మేము ఉన్నంత కాలం ప్రజాసేవలను కొనసాగిస్తూనే ఉంటామని కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు.చదువుతో దీనినైనా సాధించగలమని మొదటి ప్రాధాన్యత చదువుకేనని ఆ తర్వాతే ఏదైననని అయన సూచించారు. సోమవారం పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మట్ట కుటుంబం స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్న ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు 200 మందికి నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద మాట్లాడుతూ... గురువులను తల్లిదండ్రులను గౌరవించి వారు నేర్పిన బాటలో ప్రయాణిస్తే జీవితంలో ఏ దేన్నైనా సాధిస్తారని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం కళాశాలలో చదువుతున్నందుకు గర్వపడాలని అన్నారు. నేడు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న వారంతా ప్రభుత్వ కళాశాలలో చదివిన వారేనని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో నిష్ణాతులైన గురువులు ఉంటారని తెలిపారు. మా గురువులు నేర్పిన వినయ విధేయతలు పాటించి శ్రద్ధగా చదివి ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు. మా తల్లిదండ్రుల నుండి సేవా కార్యక్రమాలను చేస్తున్నామని శాసనసభ్యులుగా మట్ట రాగమయి ఎన్నికైన అనంతరం ఆ బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ఎమ్మెల్యే మట్ట కుటుంబం నియోజకవర్గ ప్రజల మనసులో ఎప్పటికీ గుర్తుండిపోయేలా ప్రాణం ఉన్నంతవరకు ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలు కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు. సత్తుపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థినిలకు సుమారు 250 మందికి సైకిల్ లు, 1500 మంది ప్రభుత్వ కాలేజీ స్టూడెంట్స్ కు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందించటం మరియు సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రభుత్వం, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థిని, విద్యార్థుల కు, ప్రైవేట్, ప్రభుత్వ కాలేజీ స్టూడెంట్స్ సుమారు 30,000 మందికి మోటివేషనల్ క్లాస్ లు జరిపించామని అని తెలిపారు. సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తిలింగం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో చదువు చాలా ముఖ్యమని చదువుతోపాటు లక్ష్యాన్ని సాధించేందుకు ఆత్మస్థైర్యం ఉండాలని తన అనుభవాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు డాక్టర్ మట్ట దయానంద్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజ బోయిన కోటేశ్వరావు, వసుమర్తి విశ్వనాథ్, మేకతోటి కాంతయ్య, ఈడ కమలాకర్, గోగినేని రమేష్, వంగా దామోదర్, వేముల కృష్ణయ్య, పోతురాజు కిషోర్, గాయం శ్రీను,మల్లెల రాజా, కర్రి కమలాకర్, దొంతు మాధవరావు, భూఖ్య ప్రసాద్, ఆదినారాయణ, పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కేసి పువ్వేసి చందమామ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో

**-చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా**
**-వైరాలో పట్టణంలో వెల్లి విరిసిన బతుకమ్మ వైభవం**
**-సాయిబాబా మందిరం వద్ద బతుకమ్మ పాటలతో కోలాటాలతో మహిళల సందడి**

**వైరా సూర్య ఆర్సి ::**



తెలంగాణ సంస్కృతి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరం వైరాలో వాడ వాడల పల్లెల్లో మొదలైంది. తంగేడు గునుగు గుమ్మడి కట్ల గులాబీ బంతిపూల తో అందంగా పేర్చిన బతుకమ్మలు చుట్టూ ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ ఏమేమి కాయప్పునే బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడిన మహిళ లు తొమ్మిది రోజులు పాటు సాగే బతుకమ్మ వేడుకలు ఆదివారం అట్టహాసంగా శ్రీకారం చుట్టింది పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఊర్లో ప్రతి వీధిలో పండుగ శోభ సంతరించుకోగా ఎక్కడికక్కడ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వైరా సాయిబాబా మందిరంలో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలి పువ్వు బతుకమ్మ బతుకమ్మ వేడుకలను ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తలపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి లగడపాటి బోస్ మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు కోలాట బృందం రంగా వాసవి రాయల అన్నపూర్ణ సుగ్గల మాధవి మిట్టపల్లి రాజ్యలక్ష్మి మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి సంఖ్య పాల్గొన్నారు .మహిళలు ఇంటి వద్ద తీరక్క పూలతో అందమైన బతుకమ్మ లను పేర్చి అందులో పసుపుతో గౌరీదేవిని ప్రతిష్టించి ప్రత్యేక ఆరాధన లు చేసి తల్లి చల్లంగా చూడాలని ప్రణమిల్లారు.సాయంత్రం బతుకమ్మలను కూడళ్ళ వద్దఉం చారు.ఆటపాట లతో వైరా గాంధీ చౌక్ మహాలక్ష్మి అమ్మవారి గుడి సాయిబాబా మందిరం శ్రీ కోదండ రామాలయం లో మహిళలు పాటలు పాడుతూ కోలాటాలతో హెూరెత్తించారు. ఆడపడుచులు అంతా సంప్ర దాయ దుస్తులు ధరించి బతుకమ్మ ల చుట్టూ సామూహికంగా తిరుగు తూ బతుకమ్మ పాటలకు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆడి పాడి పూల పండుగకు వన్నెతెచ్చారు. సాయిబాబా మందిరంలో ఈరోజు అమ్మ వారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు మందిరంలో మిద్దె సుబ్బారావు వెంకటరమణ దంపతులు రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## టీటీడీ కళ్యాణ మండపాన్ని పునః ప్రారంభించిన డాక్టర్ మట్టా

**కల్లూరు సెప్టెంబర్ 22 (సూర్య న్యూస్):**







కల్లూరు మెయిన్ రోడ్ లో 30 సంవత్సరాల క్రితం నిర్మించి నిరుపయోగంగా ఉన్న టిటిడి కళ్యాణ మండపాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సోమవారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి కుటుంబాల శుభ కార్యాలు తక్కువ ధరతో నిర్వహించుకునేందుకు అనువుగా ఉంటుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉన్నారు. టీటీడీ ఫంక్షన్ హాల్ బాధ్యత లు నిర్వహిస్తున్న ఏనుముల రాము యాదవ్, రుక్మిణి యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ నిర్వాహకులు పునః ప్రారంభానికి వచ్చిన రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తో పాటు ప్రారంభోత్సవానికి వచ్చిన నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ,ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా మహాసభ అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ,అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఏనుగు సత్యంబాబు, కె.వి.ఆర్, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్ ,పెద్ద బోయిన శ్రీనివాసరావు,మచ్చా వెంకటేశ్వరావు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు, నాయకులు దామల సురేష్ బాబు ,మూకర విజయరావు, నోటి కృష్ణారెడ్డి,జంగా పిచ్చిరెడ్డి, భూక్య శివకుమార్ నాయక్,బైర్ల కాంతారావు, దామాల రాజు, మేకల రవికుమార్, వేము దినాకర్ రావు, చెంపసాల వెంకటకృష్ణ,నల్లగాట్లకిషోర్, మట్ట రామకృష్ణ,జోగనబోయిన గోపాలరావు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ హానిమిరెడ్డి,నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగడారపు సత్యనారాయణ మృతి

### సంతాపం తెలిపిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి.



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లాలలో మొదటిసారిగా డిసిసిబి ఏర్పాటైన తర్వాత మొదటి సారిగా కామేపల్లి మండల నివాసి పింజర మడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి డైరెక్టర్ పగడారపు సత్యనారాయణ గారు అకాల మరణం చెందడం జరిగినది ఆ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారు మరియు కామేపల్లి మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి గారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్యగారు సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు గారు తోటకూరి శివయ్య గారు పత్తేమధు గారు మాజీ సర్పంచ్ కిన్నెర నాగయ్య గారు పింజరమడుగు గ్రామకమిటీ ఆకుటుంబాన్ని పరామర్శించి పార్థదేహానికినివాళులర్పిచి నారు.

## మహాలయ పితృపక్షాలు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మహాలయ పితృపక్షం సందర్భంగా కీర్తిశేషులు మిరియాల శ్రీనివాసులు ధర్మపత్ని అనసూర్యమ్మ, కీర్తిశేషులు డాక్టర్ ఎర్రం చంద్రశేఖరామ్, రాంపల్ల లక్ష్మణ గురుస్వామి పెద్దలను స్మరించుకుంటూ మిరియాల కాశీ విశ్వేశ్వరరావు ధర్మపత్ని పద్మావతి రాకేష్ ధర్మపత్ని శ్రావ్య దినేష్ ధర్మపత్ని శ్రీ చిన్మయి ల సహకారంతో సోమవారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

# యుద్ధ ప్రాతిపదికన యూరియా సరఫరా చేయాలి

**-గొల్లెన్ పాడ్ రైతులు నిరసన ప్రదర్శన**

**- ఇరవై వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేసిన వైరా మండలం కు వారం పది రోజుల కు 60 టన్నులు యూరియా కేటాయింపులు సరికాదు**

**-తక్షణమే 500 మెట్రిక్ టన్నుల యూరియా అందించాలి**

**-మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు**





**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్: -**

వైరా:- వరి కు యూరియా అత్యంత అవసరమైన కాలం కు చేరుకున్న దశలో యూరియా సరఫరా యుద్ధ ప్రాతిపదికన చేయాలని లేకపోతే వరి పంట దిగుబడులు ఘననీయ తగ్గి పోతాయి అని వైరా మండలం లో వరి సాగు విస్తీర్ణం దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం వైరా మండలం గొల్లెన్ పాడ్ గ్రామం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఖాళీ యూరియా సంచులు చేతబట్టి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో అధిక విస్తీర్ణంలో వరి సాగు చేసిన వైరా మండలం కు యూరియా కేటాయింపులు లో అన్యాయం జరుగుతుందని ఇరవై వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు పది రోజులు కి ఒకసారి 50 లేక 60 టన్నులు యూరియా సరఫరా చేయడం వల్ల రైతులు నెల రోజుల పాటు యూరియా కోసం క్యూ లో పట్టాదారు పాస్ పుస్తకాలు పెట్టిన ఒక్క యూరియా కట్ట అందడం లేదని అన్నారు , మండలం లో వ్యవసాయ అధికారులు ఎక్కువ యూరియా సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ అవసరమైన యూరియా సకాలంలో సరఫరా కాకపోవడంతో పంట తరణం దాటి పోతుంది అని రైతులు భయాందోళనలకు గురి అవుతున్నారు అని అన్నారు ఖమ్మం జిల్లా లో వైరా, పత్తి పంట సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్న మండలాలను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు, వైరా మండలం కు వెంటనే యుద్ధప్రాతిపదికన 500 మెట్రిక్ టన్నుల యూరియా అందించాలి అని డిమాండ్ చేశారు. పత్తి, పెసర పంటలు అధిక వర్షాలు మూలంగా దెబ్బతిన్నాయి అని పత్తి దిగుబడి దారుణం గా పడిపోతుంది అని అన్నారు, మార్క్ ఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలి అని ఇప్పటికే మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయకపోవడంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు 8868పొద్దలేక, రైతులు బహిరంగ మార్కెట్ లో క్వింటా పైసలు నాలుగు వేల రూపాయలు కు అమ్ముకుని నష్టపోతున్నారు అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లా లో రబీ సీజన్లో వరి సన్న ధాన్యం బోనస్ 63 కోట్ల రూపాయలు విడుదల చేసి రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని కోరారు , వర్షాలు తో నష్టపోయిన ఉన్న రైతులకు యూరియా అందించడం, బోనస్ 63 కోట్ల రూపాయలు అందజేయడం పై జిల్లా మంత్రులు చొరవ చూపాలని కోరారు. పత్తి కొనుగోలు వ్యవసాయ మార్కెట్ ఆవరణం లో చేయాలని అలాకాకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ జిన్నింగ్ మిల్లులు వద్ద పత్తి కొనుగోలు చేయడం వల్ల మరో గత్యంతరం లేక సిరియల్ లో పడిగాపులు ఉండి జిన్నింగ్ మిల్లులు యాజమాన్యం, సిసిఐ బైయర్ దయ దక్షణ్యం పై ఆధారపడి పత్తి అమ్ముకునే స్థితికి రైతులు నెట్టాబడురు అని వ్యవసాయ మార్కెట్ లలో పత్తి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు అమరనేని వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్, ఆళ్ళ వెంకట్రావు,రాజేంద్ర ప్రసాద్, శ్రీరామనేని ప్రసాద్, వెంపటి సత్యం, నల్లమోతు రాజా బాబు ,ఆళ్ళ జ్యోతి, చంద్ర ఉమా, రేణుక,రంగయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోటీకి సాటి లేని రైజింగ్ కిడ్స్ స్కూల్- ఏదులాపురం మున్సిపాలిటీ



**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**

ర్యాంకులే లక్ష్యంగా, మార్కులే పరమావదిగా చదువుపై మాత్రమే అత్యధిక దృష్టి పెట్టె ఈ పోటీ ప్రపంచం లో, మార్కులే కాదు శారీరక దృఢత్వం లో పోటీలలో మాకు సాటి లేరంటూ మరోసారి ఋజువు చేసుకున్నది రైజింగ్ కిడ్స్ ప్రైమరీ స్కూల్. ఖమ్మం అర్బన్ మండలం లోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్ లో నరేష్ కరాటే అకాడమీ వారిచే నిర్వహించబడిన కరాటే బెల్ట్ టెస్ట్ కాంపిటీషన్ లో మన రైజింగ్ కిడ్స్ ప్రైమరీ విద్యార్థులు 21మంది పాల్గొనగా అందులో 19 మందికి అత్యుత్తమ ప్రతిభ కనపరిచి 19 బెల్ట్ లను కైవసం చేసుకున్నారు, ఇందులో నరేష్ కరాటే అకాడమీ చైర్మన్ నరేష్, రైజింగ్ కిడ్స్ కరస్పాండెంట్ ప్రదీప్ మరియు వారి స్టాఫ్ బృందం పాల్గొన్నారు.

## బాల త్రిపురసుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని బనిగండ్ల పాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయ కోదండరామ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో దేవీ నవరాత్రులు శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీ వేదాంతం రాదకృష్ణమాచార్యులు మొదటి రోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు యన్నం. వెంకటరామిరెడ్డి, ఆదెమ్మ, వారి మనమరాలు ఎన్నారై శీలం.అనూషగోపిరెడ్డి, గ్రామ పెద్దలు వెన్నపూస సుధాకర్ రెడ్డి, పత్తి. అప్పారావు, బండి వెంకటేశ్వరరావు, వసుమర్తి. శ్రీనివాసరావు,జవాజి హనుమంతరావు, శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు జంగా.గుర్నాథ్ రెడ్డి, దండమూడి సతీష్, తల్లపురెడ్డి. అయ్యప్ప రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఆరు సంవత్సరాలలోపు బాలబాలికల తల్లులకు అవగాహన సదస్సు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 22)మండలంలోని భాగ్యనగర్ తండా సెక్టార్ లో పోషణ మాసం సందర్భంగా సోమవారం చంద్రలగూడెం సూర్య తండ ఒకటి రెండు అంగన్వాడి కేంద్రాల్లో ఈసీసీఈడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ఎంత అవసరమో ఆ వయసులో వారికి నేర్పినట్లైతే అన్ని రకాలుగా అభివృద్ధి చెంది వారి యొక్క మెదడు 90 శాతం వరకు ఈ వయసులో అభివృద్ధి చెందుతుంది.కాబట్టి ప్రతి ఒక్క పిల్లవాడు స్కూలుకు హాజరు కావాలని ప్రీస్కూల్ యొక్క మెటీరియల్ గురించి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు తెలియపరచడం జరిగింది.పిల్లలకు ఆటపాటల ద్వారా అన్ని రకాల అభివృద్ధులు జరిగి వారి సర్వతో ముఖాభివృద్ధికితోడ్పడుతుంది.ప్రీస్కూల్ కురావడం వలన పిల్లలకి స్నేహభావం అందరితో కలిసిమెలిసి ఆడుకోవడం ఆలోచించే విధానం మొదలుకొని అన్ని కూడా జరుగుతాయి.ఆడ మగ సమానం,లింగ వ్యవస్థ ఉండకూడదని తెలియపరచడం జరిగింది.ఎవరు కూడా 18 సంవత్సరాలలోపు పెళ్లి చేయకూడదని బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఆటపాటలు బడి అంగన్వాడి బడి,అంగన్వాడి చదువు-సమగ్రాభివృద్ధికి నెలవు"తల్లి బిడ్డ క్షేమం అంగన్వాడి ఆశయం"అనే నినాదాలతో ర్యాలి నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో సూపర్వైజర్ మాలతి కుమారి పోషణ అభియాన్ బిసి రమేష్ అంగన్వాడి టీచర్ సుశీల కమలా బాయి,పద్మ ఆయాలు ప్రీస్కూల్ పిల్లలు తల్లులు యుక్త వయసు బాలికలు పాల్గొన్నారు.

# భక్తులు నడుమ మొదటి రోజు పూజలు ప్రారంభం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్**



**సెప్టెంబర్ 22 :** మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రహదారి వెంబడి వేచి ఉన్న శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం నందు దేవి శరన్నవ రాత్రులు మొదటి రోజు భక్తులు నడుమ పూజలను అర్చకులు సోమవారం ప్రారంభించారు అనంతరం అమ్మవారి సన్నిధిలో కలషా స్థాపన పూజ మరియు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అష్టోత్తర నామ పారాయణం మొదలు వాటిని ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు వివిధ గ్రామాల భక్తులు అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలు




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

కళాశాల ఆవరణలో ప్రారంభమైన బతకమ్మ సంబరాలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సేకరించిన ఆకులు మరియు పువ్వులతో ప్రకృతికి హాని కలిగించే రంగులను వాడకుండా కళాశాల లేడీ ఫ్యాక్టరీ మరియు విద్యార్థినులు బతుకమ్మలను అంగరంగ వైభవంగా సుందరీకరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు కోలాటాలతో పాటలతో మరియు డీజే తో బతుకమ్మ పాటలకు డాన్సులు వేస్తూ కళాశాల ఆవరణకు మంచి శోభ ని తీసుకొని వచ్చారు.కళాశాలలో బీ.టెక్, ఎం.టెక్, ఎం.బి.ఏ, ఒకేషనల్, పాలిటెక్నిక్ డిప్లమా, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ మరియు తదితర వివిధ రకాల కోర్సులతోపాటు న్యూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కళాశాల ఖమ్మం నగరానికి పరిచయం చేస్తూ తద్వారా బహుళజాతి కంపెనీలని కళాశాలలకు రప్పించి విద్యార్థినీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఇస్తున్నామన్నారు. ప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సుల్లో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయగలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు.అదేవిధంగా కళాశాలలో ఏ సబ్జెక్ట్ లో నైనా నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు కళాశాల నందు అందజేస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కళాశాలలో ఎక్స్పీరియన్స్ బోధన సిబ్బంది తో ప్రైవేట్ కార్పొరేట్ హైదరాబాద్ కళాశాలలకు దీటుగా మంచి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ వేడుకలలో డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థినులు పావని, యామిని, సమత, సంధ్య, నాగమణి, చైతన్య, రక్షిత, స్రవంతి, దీక్షిత శ్రీ సాయి ఆట పాటలతో బతుకమ్మ ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, డిడియుజికెవై స్కిల్ డెవలప్మెంట్ ఇంచార్జీ ప్రసాద్, శ్రీనివాస్, కళాశాల ఏవో చిరంజీవి, ఇంచార్జీ ప్రిన్సిపాల్ చైతన్య , డిడియుజికెవై కళాశాల సిబ్బంది చరణ్, కోటి, రేష్మా, రమాదేవి, ఈశ్వరి, హేమలత విద్యార్థిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి నిలయంలో పూర్ణకంటి అద్విత్ తేజ్ పుట్టినరోజు వేడుకలు



**వైరా సూర్య ఆర్ సి :-** మార్పు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ లోని శాంతి నిలయంలో వైరా మున్సిపాలిటీకి చెందిన పూర్ణకంటి ప్రేమ్ చరణ్ తేజ్, దివ్య దంపతుల ప్రథమ పుత్రుడు పూర్ణకంటి అద్విత్ తేజ్ 4వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలోని దివ్యంగుల సమక్షంలో జన్మదిన కేక్ కటింగ్ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మానసిక వికలాంగుల మధ్య పూర్ణకంటి అద్విత్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. శాంతి నిలయంలో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం వలన ఇక్కడ ఉన్న పిల్లలకు మనోధైర్యం ఇచ్చిన వారు అవుతారు. ఇక్కడ ఉన్న పిల్లలు ఒకరోజు సంతోషంగా భోజనం చేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణకంటి రామారావు, పూర్ణకంటి శోభారాణి, పూర్ణకంటి అన్విత్ తేజ్, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫ్రీ, సిస్టర్ బిజిలీ, శ్యామల, రోసాలియా సిస్టర్స్ పాల్గొన్నారు.

# 'ప్రజావాణి'కి వినతుల వెల్లువ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మండల ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి అర్జిదారులు సంబంధిత అధికారులకు తమ గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతులను ప్రజావాణి అధికారులకు అందించారు. మండలంలోని చప్పట్లపాలెం గ్రామంలో పాత చెరువు కట్ట కి వెళ్లే రహదారి, ఎన్ఎస్పి కాల్వ కట్ట రహదారి ఆక్రమణకు గురయ్యాయని, పంట పొలాలకు వెళ్లే రైతులను వెళ్ళనీయకుండా ఆక్రమణదారులు అడ్డుకుంటున్నారని సంబంధిత అధికారులు ఆ ప్రదేశానికి వచ్చి విచారణ జరిపి రైతులు అట్టి రహదారులను వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని తహసిల్దార్ మద్దెల రమాదేవికి అందించిన వినతి పత్రంలో పేర్కొన్నారు వినతి పత్రములు అందించిన వారిలో రైతులు ధారగాని నారాయణ, బోయినపల్లి నరేష్, సంపసాల రామారావు, నంజాల నాగేశ్వరరావు, తుపాకుల నరేష్ లు వున్నారు.

# ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



వియం బంజర్ జంగాల కాలనిలో విషాదం నెలకుంది. పెనుబల్లి మండలం వీ.ఎం.బంజర్ పిఎస్ పరిధి లోని జంగాల కాలనీలో ఉరి వేసుకుని అనుమానస్పదంగా కొండ పల్లి సుబ్బారావు (35) అనే యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు కుల వృత్తి వనములికలు అమ్ముకునేందుకు దేశాటనకు వెళ్లి ఆదివారమే తిరిగి వచ్చాడని అంతలోనే రేకులతో నిర్మించిన ఇంటిలో ఇనప రాడ్డుకి చీరతో ఉరి వేసుకొని మృతి చెంది ఉన్నాడని తెలిపారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు గల కారణంగా స్థానికులు అనుమానిస్తున్నారు. కుమార్తె చూసి తెలపడంతో స్థానికులు వియ్యం బంజర పోలీసులకు సమాచారం అందించారు. సీఐ ముత్తిలింగం ఘటనస్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి విచారణ చేపట్టారు. మృతుడికి భార్య ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

# ప్రజావాణి లో డంపింగ్ యార్డ్ సమస్యల సత్వరమే పరిష్కరించాలి-ఏదులాపురం మున్సిపాలిటీ

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూకే సురేష్ నాయక్.**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ప్రజావాణి లోప్రజల సమస్యలనే తన సమస్యలుగా భావించి ఏదులాపురం మున్సిపాలిటీ స్మశాన వాటికలో చెత్త వెయకుండా డంపింగ్ యార్డ్ కి వేరే స్థలం చూపించాలని సోమవారం ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ వినతి పత్రం భూక్య సురేష్ నాయక్ ఇవ్వటం జరిగింది. గత కొన్ని రోజులుగా స్మశానవాటిక పరిశీలించగా ఏదులాపురం మున్సిపాలిటీ చెత్తంతా తీసుకెళ్లి వేయడం వల్ల స్మశానవాటిక వెళ్లే వారికి ఇబ్బంది కలుగుతుంది. దుర్వాసన వచ్చి వెళ్లడానికి కూడా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీని పరిశీలించిన సురేష్ నాయక్ వినతిపత్రం ఇవ్వటం జరిగింది. తాసిల్దార్ సానుకూలంగా స్పందించి స్థలం పరిశీలించి డంపింగ్ యార్డ్ కు స్థలం కేటాయించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా భూ సమస్యలు సాదాబ్యానామకు ఎక్కించాలని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రైతులకు హామీ ఇవ్వటం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

## -తొలిరోజు బాలత్రిపుర సుందరీ దేవిగా దర్శనం

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**

దసరా పండుగ వచ్చిందంటే చాలు గ్రామాలనుండి పట్టణాల వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణా రాష్ట్ర ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకునే పండుగ కూడా దసరా పండుగే. ప్రముఖ పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరు ఏరియాలోని వివిధ ప్రాంతాల్లో అమ్మవారి ఉత్సవాల ఏర్పాట్లు ఘనంగా చేశారు. పట్టణంలోని పంచముఖ వేద గాయత్రీ మాతా ఆలయం, కనకదుర్గ దేవీ ఆలయం, కాళీమాతా ఆలయాలతో పాటు సమితి సింగారం, బొంబాయి కాలనీ, పాత మణుగూరు ఇలా అనేక ప్రాంతాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.తొలిరోజు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

**-దసరా విశిష్టత**

దసరా అంటే ప్రధానంగా దుష్ట శక్తులపై సాధించిన విజయానికి ప్రతీకగా చెబుతారు. అలాగే శ్రీరాముడు రావణుడిని సంహరించాడని అందుకే విజయదశమి అని కూడా అంటారని పురాణాలు చెబుతున్నాయి. రాక్షస రాజు మహిషాసునిపై దుర్గాదేవి సాధించిన విజయాన్ని కూడా జరుపుకునే రోజుగా వర్ణిస్తారు.ఇలా అనేక కథనాలు దసరా పండుగ గురించి చెప్పుకొస్తున్నారు.ముఖ్యంగా పాండవులు వనవాసానికి వెళ్లే సమయంలో తమ ఆయుధాలను జమ్మిచెట్టుపై దాచి విజయదశమి రోజున వాటిని తిరిగి తీసుకున్నారని మరో కథనం.అందుకే జమ్మిచెట్టుకు పూజలు చేసి జమ్మి ఆకులను పంచుతారు.

**-తొలిరోజు బాలత్రిపుర సుందరీ దేవిగా...**





దసరా పండుగ సందర్భంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు దైవారాధన,ఉపాసనతో కూడినవి. నవరాత్రులు ఆ జగన్మాతను నవరాత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు.

సోమవారం తొలిరోజు కావడంతో అమ్మవారు శ్రీబాలత్రిపుర త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు.రెండోరోజు శ్రీ గాయత్రీ దేవిగా,మూడోరోజు శ్రీ అన్నపూర్ణ దేవిగా,నాలుగో రోజు శ్రీ కాత్యాయనీ దేవిగా,ఐదో రోజు శ్రీ మహాలక్ష్మీ దేవిగా,ఆరోరోజు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవిగా,ఏడో రోజు శ్రీ మహాచండీ దేవిగా,ఎనిమిదో రోజు శ్రీ సరస్వతీ దేవిగా,తొమ్మిదో రోజు శ్రీ దుర్గాదేవి గా,పదో రోజు మహిషాసుర మర్ధిని దేవిగా,పదకొండో రోజు విజయదశమిన శ్రీ రాజ రాజేశ్వరి దేవిగా భక్తులకు ఈసారి పదకొండు అలంకారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# సింగరేణి గ్రామంలో దుర్గామాత శరన్నవరాత్రి,ఉత్సవాకు ప్రారంభం.





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి సెప్టెంబర్ 22)గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ దేవాలయం వద్ద దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా, ప్రారంభమయ్యాయి. మొదటి రోజైన సోమవారం విగ్రహ దాత తోకల లింగయ్య-సుభద్ర దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఆలయ అర్చకుల సాన్నిధ్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి మహామంగళహారతి నిర్వహించగా,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదం పొందారు.అమ్మవారిని శైలపుత్రి రూపంలో అలంకరించగా,భక్తులు పూలతో,కర్పూరారతతో ఆరాధన చేసి తమ కోరికలు తీర్చమని దుర్గామాతను ప్రార్థించారు.ఆలయ ప్రాంగణం భక్తజన సంచారంతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో ఎర్ర ప్రవీణ్, రమేష్,వైభవ్ మనియార్,ఎర్ర శీను, లావణ్య,కుసుమ, వందన పాల్గొన్నారు.శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో సింగరేణి గ్రామంలోని ఆధ్యాత్మిక,వాతావరతో నిండిపో యింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాల వేడుకలు

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-**





మున్సిపాలిటీ పరిధిలోని మేదం బస్తీలో బతుకమ్మ సంబరాలు మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను ఆడపడుచులు ఆటపాటలతో, కోలాట నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు.దీనిలో భాగంగా తాటిపల్లి ఎంక్లేవ్ లో ఎంగిలిపూల బతు కమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునుండే చిన్న, పెద్ద తేడా లేకుండా తంగేడు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చుటలో పోటీపడ్డారు. చిన్న..పెద్దా తేడా లేకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో ఆట,పాటలతో మహిళలు వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తెలంగాణా సంస్కృతి,సంప్రదాయానికి ప్రతీకగా బతుకమ్మను తొమ్మిది రోజులు ప్రత్యేకమైన పేర్లతో పిలుస్తారు. తొలిరోజు ఎంగిలి బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ,ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఏ ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ చివరగా తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు. తొమ్మిదో రోజు దసరా పండగ ముందు వచ్చే సద్దుల బతుకమ్మను అత్యంత పెద్దగా పేర్చి తమ భక్తిని చాటుతారు.ఊరిలోని ఆడపడుచులందరూ ఒకచోటకు చేరి బతుకమ్మ పాటలను పాడి మేళ తాళాలతో ఊరేరింపుగా గంగమ్మ ఒడిలోకి చేర్చుతారు.ఈ కార్యక్రమంలో తాటిపల్లి రాజేశ్వరి, అయితా విజయలక్ష్మీ, కంభం పాటి కౌస్తుభమణి, చారుగుండ్ల ఉమాసుందరి, గునిపాటి రిరిజ, బోగా పద్మావతి, బొడ్ల శిల్ప, సంకా నాగశ్రీ, పబ్బతి రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

# బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు..

## -శివాలయంలో అన్నప్రసాద వితరణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో దసరా సందర్భంగా దేవి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో సోమవారాన్నిపురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికాలో నివసిస్తున్న అభ్యస్ వారి కుమారుడు వినయ్ రజనీకాంత్ కుటుంబీకులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, దసరా నవరాత్రులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్న ప్రసాద వితరణ, కుంకుమ పూజ కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# మాకు స్వయం ఉపాధిని కల్పించండి

## -14వ వార్డు డ్వాక్రా మహిళలల విజ్ఞప్తి

**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**



కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు డ్వాక్రా మహిళలు మున్సిపాలిటీ కార్యాలయం ముందు తమకు స్వయం ఉపాధిని కల్పించేందుకు పిండివంటలు, బేకరి కోసం కంటేనర్ పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమీషనర్ ని కోరుతున్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కమీషనర్, చైర్మన్, కౌన్సిలర్ ని కార్యాలయం ముందు కంటేనర్ ఏర్పాటుకు అనుమతి కోరగా రోడ్డు డ్రైన్స్, కాల్వలు మరమత్తులు ఉన్నాయని కొంత వేచిఉండాలని అన్నారని వివరించారు. కానీ ప్రస్తుతం ఆ స్థలంలో వేరే వారు కంటేనర్ పెట్టారని, కంటేనర్ పెట్టిన వారిని అడగగా మున్సిపల్ అధికారులు తనకు పర్మిషన్ ఇచ్చారని తెలిపారు. తాము కార్యాలయంలో అడుగగా అతనికి పర్మిషన్ ఇవ్వలేదని, అక్కడి నుండి అతనిని తొలగిస్తామని తెలిపినప్పటికి ఇప్పటికి అతను అక్కడే కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం ముందు పిండివంటలు, బేకరి కోసం కంటేనర్ ఏర్పాటు చేసుకున్నామని తమకు అనుమతి ఇవ్వాలని వార్డు డ్వాక్రా మహిళలల విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెనుబల్లి నూతన తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండల నూతన తహసిల్దారిగా శ్రీనివాస్ యాదవ్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. గత తహసిల్దార్ నారాయణమూర్తి బదిలీ అవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం నుండి బదిలీపై పెనుబల్లి మండల తాసిల్దారుగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది తహసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రణాళికబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి.......



**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణకు మార్కింగ్ చేయాలి**

**-ఖాళీ స్థలాల పరిశుభ్రత బాధ్యత యాజమాన్యాలు తీసుకోవాలి**

**-ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం అభివృద్ధి చేసేందుకు చర్యలు**

**-ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 12వ డివిజన్ లో పెట్ పార్క్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, సోమవారం సాయంత్రం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 12వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు 49.80 లక్షలతో నిర్మించనున్న పెట్ పార్క్ ను, 89 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు విస్తరణ, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, మనం ప్రస్తుతం చేసే అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగర ప్రజల ఆరోగ్యం బాగా ఉండాలంటే ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త వేయకుండా చూడాలని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా కాలనీనీ క్లీన్ గా పెట్టుకోవాలని అన్నారు. రాజకీయ అవసరాల కోసం పాలన జరగవద్దని అన్నారు. పేదలకు ప్రణాళిక ప్రకారం ఇంటి స్థలాలు కేటాయించి కాలనీలు కట్టాలని అంతే తప్ప ఎక్కడంటే అక్కడ భూ ఆక్రమణలు చేయకుండా మొదటి దశలోనే నిరోధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రోడ్లపై ప్రార్ధన మందిరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, దేవుడు ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని చూడరని అన్నారు. ప్రజలు ఒప్పుకోవడంతో చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చేస్తున్నామని అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణ మార్కింగ్ చేయాలని, ప్రజలు ఒప్పుకుంటే వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో ఖమ్మం నగరం ట్రాఫిక్ ఫ్రీ అవుతుందని, గతంలో వేసిన బైపాస్ రోడ్డు నేడు సరిపోవడం లేదని, ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మంచి శాంతి భద్రతలు ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు అందరూ సంతోషంగా, ఆహ్లాదంగా గడిపేలా ఖమ్మం నగరం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రివర్యుల నాయకత్వంలో ఖమ్మం నగరం నలువైపుల అభివృద్ధి చెందుతుందని అన్నారు. 250 కోట్లతో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, 39 కోట్లతో ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి, 155 కోట్లతో మార్కెట్ యార్డ్ నిర్మాణం, విలీన గ్రామాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ



అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు జరుగు తున్నాయని అన్నారు. ఖమ్మం నగరంలో మట్టి రోడ్డు లేకుండా సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని, మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త బయట వేయవద్దని, రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంప్ నిర్మాణం చేయవద్దని అన్నారు. మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, కోటి 40 లక్షలతో 12వ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రేరణ తీసుకొని పెంపుడు జంతువుల కోసం ప్రత్యేక పార్కు ఖమ్మం నగరంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్ లలో మంత్రి వర్యుల సూచనల ప్రకారం అంతర్గత రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులు, ప్రధాన రోడ్ల విస్తరణ జరుగుతున్నాయని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో పారిశుధ్యం, గ్రీనరీ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, దీనికి ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అందాలని మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలి.....

**-సీఎం రేవంత్ రెడ్డి**

**-జాతీయ రహదారులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర సిఎస్ కె. రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి జాతీయ రహదారుల అంశంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్. 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్-డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్. 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్.హెచ్. అధికారులు, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు. ఎన్.హెచ్. 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఈ రోడ్డు పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ భూ బదలాయింపు వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్. 163జి లో భాగంగా ఖమ్మం జిల్లాలో 12 కిలోమీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉందని అన్నారు. కొదుమూరు గ్రామంలో రైతులతో





చర్చలు జరుపుతున్నామని, వారిని ఒప్పించి పెండింగ్ ఉన్న 2.6 కిలో మీటర్ల భూ సేకరణ సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు. 42 హెక్టార్లు 5 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్నాయని, వీటిలో 3 రెవెన్యూ గ్రామాల రైతులకు పరిహారం వచ్చిందని, ఈ భూములను సెప్టెంబర్ చివరి నాటికి బదలాయింపు చేస్తామని, మల్లెమడుగు, రేగులచలక రెవెన్యూ గ్రామాలకు సంబంధించి ఎన్.హెచ్ నుంచి పరిహార చెల్లింపులు పెండింగ్ లో ఉన్నాయని, సదరు గ్రామస్తులతో మాట్లాడి బ్యాంకు వివరాలు తీసుకుని అక్టోబర్ 15 నాటికి ఈ గ్రామాలలో భూ బదలాయింపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నేషనల్ హైవే ఈఈ యుగేందర్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి :

**- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్**







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్డిమాండ్ చేశారు. ? సోమవారం తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ,కొక్కిరేణి, దమ్మాయిగూడెం. గ్రామాలలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా తిరుమలాయపాలెం మండలంలో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. సాధారణంగా ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం ఒకటి లేదా రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాల వల్ల పత్తి చెట్లు ఏపుగా పెరిగినా, కాయలు కుళ్లిపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు. కౌలు రైతులు ముందుగానే కౌలు చెల్లించి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు,అకాల వర్షాలతో కౌలు రైతులు అత్యధికంగా నష్టపోయారు, చాలా మంది ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ? రైతులు మొత్తం అప్పులపాలై తీవ్ర నష్టాల్లో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# లలిత త్రిపుర సుందరి గా అమ్మవారి దర్శనం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. బతు కమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలోని బాలు స్వామి శ్రీకృష్ణ మందిరంలో బ్రతకమ్మ వేడుకలను ప్రారంభించారు. లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారిని అలంక రించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానవ కోటి శాంతి జీవన భక్తి మార్గంలో అమ్మవారి ఆశీస్సులు కలగాలని వేదమంత్రాలతో పండిత పూజారులు శాంతి హెూమం నిర్వహించారు. లలిత త్రిపుర సుందరి అమ్మవారిని భక్తులు కనులారా దర్శించి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాదం ప్రారంభించారు.ల

# స్థానికులు వర్సెస్ చత్తీస్ఘడ్, ఒరిస్సా "కూలీ"లు

- పోస్టాఫీస్ అడ్డ వద్ద కూలీల మధ్య ఉద్రిక్తత
- దాడులు చేస్తామంటే సహించేదిలేదు
- వన్ టౌన్ సీఐ కరుణాకర్







కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం పట్టణంలోని దినసరి కూలీ పని చేసుకునే కూలీల అడ్డా అయిన పోస్టాఫీస్ సెంటర్లో ఉన్నట్లుండి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోస్టాఫీస్ అడ్డా వద్ద స్థానిక కూలీలు, ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి వచ్చిన వలస కూలీల మధ్య సోమవారం తీవ్ర దుమారం చెలరేగింది. స్థానిక యూనియన్ కార్డులు ఉన్న కూలీలు ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి వచ్చిన వలస కూలీపై విరుచుకుపడ్డారు. తమ ప్రాంతంలో కూలీ పనులకు యూనియన్ నిర్ణయించిన ధరలకే కూలీ పనులు చేసుకోవాలని మీరు వచ్చి తక్కువ ధరలకు కూలీలకు వెళ్లడం వల్ల రోజు వారీ పనులు దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కర్రలతో వారిని అడ్డా నుంచి తరిమికొట్టే యత్నం చేశారు. ముఖ్యంగా పనుల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేసిన స్థానిక కూలీలు, బయట రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వాగ్వాదం తీవ్రరూపం దాల్చి కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరికి స్థానిక కూలీలు కలిసి ఛత్తీస్గఢ్, ఒడిశా కూలీలను తరిమేయడంతో పరిస్థితి మరింత ఉత్కంఠగా మారింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను పిలిచి మాట్లాడే ప్రయత్నం చేశారు. అయినా పరిస్థితి చక్కబడకపోవడంతో విషయం వన్ టౌన్ సిఐ కరుణాకర్ వరకూ వెళ్ళింది. వెంటనే స్పందించిన ఆయన ఒక వ్యక్తి నుంచి ఇంకో వ్యక్తికి హాని చేయాలని చూస్తే పోలీసు వ్యవస్థ చూస్తూ ఉరుకోదని స్థానిక కూలీలను గట్టిగా హెచ్చరించారు. విషయాన్ని యూనియన్ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. దేశంలో పుట్టి దేశంలో పెరిగిన ఎవరైనా... ఎక్కడికి వెళ్ళయిన బతకవచ్చని ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి వచ్చిన వలస కూలీలపై దౌర్జన్యం, దాడి జరిగినట్లు తన దృష్టికి వస్తే మాత్రం సహించేదిలేదని హెచ్చరించారు.

## అనుమానిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలి

–గుండాల సీఐ రవీందర్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారసపడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని గుండాల సీఐ రవీందర్ సూచించారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ముందస్తు చర్యలలో భాగంగా సోమవారం గుండాల పస్రా రహదారి మార్గంలోని నర్సాపురం వద్ద ఎస్సై సైదా రవూఫ్, సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించే ప్రతీ వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగం గా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమా చారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రజలందరికి అందేలా చూడాలి



–చౌక దుకాణం డీలర్లతో సమావేశమైన తహశీల్దార్ మణిధర్.

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని సివిల్ సప్లై డీలర్లతో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మణిధర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రజలందరికి అందేలా చూడాలని, షాపులు సమయ పాలన పాటించాలని ప్రతి నెల మొదటి తేదీ నుండి 15 వ తేదీ వరకు ఇవ్వాలని,డీలర్లు ప్రజలతో సఖ్యతగా ఉండాలని, బియ్యం నిల్వల్లో,రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు జరిగితే సహించేది లేదని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు కొడాలి వెంకటేశ్వర్లు, మండలంలోని రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని కోయగూడెం ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ బృందం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గిరిజన శాఖ నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రాజెక్ట్ అధికారి. రాహుల్‌కు వినతి పత్రం అందజేశారు. పోరుబాట యాత్రలో భాగంగా కోయగూడెం ఆశ్రమ పాఠశాలను పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఇటీవలే సందర్శించింది. పరిశీలనలో అనేక సమస్యలు వెలుగులోకి రాగా వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ తెలిపారు. అధికారులు తూతు మంత్రంగా నోటీసులు ఇస్తామనే, పేరుతో చేతులు దులుపుకున్నారే తప్పా, ఎలాంటి పరిష్కారం చూపలేదని విమర్శించారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకుండా ఉండడం, విద్యార్థులు స్నానం చేసే వద్ద దుర్వాసన రావడం, వంటలు చేసేందుకు కట్టెలు వాడకం చేసి గ్యాస్ బిల్లులు తీసుకోవడం వంటి పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పిఓని కలిసిన బృందంలో పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగెల శివ, బానోత్ నరేందర్, మోహన్ తదితరులు ఉన్నారు.

## నేడు ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం




కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని కూలిలైన్, గాజులరాజం బస్తీని అనుసందానిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు 10 వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుల చే మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడుతుందని ఆయుర్వేద వైద్య నిపుణులు తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, మధుమేహం, కీళ్ల నొప్పులు, ఆయాసం, దగ్గు జలుబు ఇంకా ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు, స్త్రీ సంబంధిత వ్యాధులకు మందులు ఉచితంగా ఇవ్వబడును . కావున ప్రజల ఈ సదవకాశంను వినియోగించుకోవాలని కోరారు.

## నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయాలి

– పిపీలు, కోర్టు డ్యూటీ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–నేరస్తులకు శిక్షలు పడేలా పోలీసులు కోర్టు డ్యూటీ అధికారులు పని చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అశ్వరావుపేట, మణుగూరు, కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్లలో నమోదైన మర్డర్ కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఘనంగా సత్కరించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మీ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లావణ్య, విశ్వశాంతి, రాజారావు, కోర్టు డ్యూటీ అధికారులు మణుగూరు నుంచి అశోక్, త్రీ టౌన్ నుంచి హేమీలాల్, ఆశ్వరావుపేట నుంచి నాగేశ్వరరావులను శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా లోక్ అదాలత్‌లో అత్యధికంగా కేసులు పరిష్కరించడంలో ప్రతిభ కనబరిచిన సుజాతనగర్ కోర్టు డ్యూటీ అధికారి మోహన్, కొత్తగూడెం 3టౌన్ జేఎఫ్సీఎం కోర్టు డ్యూటీ అధికారి శోభన్‌లను కూడా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి - టిడిపి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, టైమ్ స్కేల్ అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, పూర్తికాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఇల్లందుల నరసింహులు,యాకయ్య,మధు,కృష్ణ నరసయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారుల అభివృద్ధికి తక్షణ చర్యలు అవసరం

-రాజమార్గానికి ...సేవా,అనుసంధాన మార్గాలు నిర్మించండి
-సీఎం రేవంత్ ని కోరిన మంత్రి తుమ్మల
-ప్రధాన సమస్యలపై సీఎంకు మంత్రి తుమ్మల లేఖ
-రహదారుల అవసరాల దృష్ట్యా ప్రాధాన్యత కల్పించండి
-ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు కల్పించండి
-ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు 7 కిమీటర్ల అనుసంధానించాలి
-జగ్గయ్యపేట కొత్తగూడెం నేషనల్ హైవే మంజూరుకు మంత్రి వినతి
-రహదారుల నిర్మాణంతో పరిశ్రమలు, పర్యాటక రంగం అభివృద్ధి
-కలెక్టర్లు నేషనల్ హైవే అధికారుల తో సమీక్షలో సీఎం రేవంత్ ను లేఖ ద్వారా కోరిన తుమ్మల

ఖమ్మం (సూర్య బ్యూరో):

జిల్లాలో జాతీయ రహదారి అభివృద్ధి, అనుసంధాన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాలో రవాణా సౌకర్యాల మెరుగుదల,పారిశ్రామిక పురోగతికి రహదారుల విస్తరణ, అనుసంధానంతో సాధ్యమవుతుందని తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్లు, నేషనల్ హైవే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో లేఖ ద్వారా ఈ అంశాలను తుమ్మల ప్రస్తావించారు. రహదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి తుమ్మల లేఖలను అందించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను వారికి వివరించారు. ఖమ్మం%-%దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే (జాతీయ రహదారి)కి ఖమ్మం నియోజకవర్గ పరిధిలో రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు పూర్తి అయ్యేలా ఖమ్మం – కొరివి రోడ్డు నుండి నూతన కలెక్టరేట్ (అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే) వరకు7 కిలోమీటర్ల రహదారిని. రింగ్ రోడ్ కు అనుసంధానంగా తక్షణం మంజూరు చేయాలని సీఎంను కోరారు. జగ్గయ్యపేట%-%కొత్తగూడెం వయా బోనకల్, వైరా, తల్లాడ నేషనల్ హైవే ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారులు పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో పరిశ్రమలకు, వాణిజ్యానికి, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం, పాల్వంచ, మణుగూరు, అశ్వాపురం వంటి పారిశ్రామిక పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాద్రి రామాలయం కొత్త శోభ సంతరించుకొని ఉందని పేర్కొన్నారు.అలాగే పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలు సులభంగా అనుసంధానమవుతాయని పేర్కొన్నారు. దీంతో ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా సారపాక నుండి కాళేశ్వరం వరకు వయ అశ్వాపురం.ఎటూరి నాగారం జాతీయ రహదారిని మంజూరు చేయాలని. బూర్గంపాడు నుండి జంగారెడ్డిగూడెం వరకు వయ ములకలపల్లి. దమ్మపేట వరకు నూతన జాతీయ రహదారిని మంజూరు చెయ్యాలని కోరినారు. రహదారుల విస్తరణ, బైపాస్ అనుసంధానం, కొత్త నేషనల్ హైవే మంజూరుపై దృష్టి సారించాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రజా రవాణా, పరిశ్రమలు, పర్యాటక రంగాల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి పంపితేనే ప్రాంతీయ ప్రజలు నిజమైన లాభం పొందుతారని మంత్రి అభిప్రాయపడ్డారు.రహదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ తక్షణ ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

## .దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ

ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:

స్థానిక ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ ఎ పాలిటెక్నిక్ ఎ ఎంబీఏ ఎ ఎంటెక్) నందు కళాశాల ఆవరణలో ప్రారంభమైన ఫ్రెషర్స్ డే వేడుకలకి ముఖ్య అతిథిగా వచ్చిన కళాశాల దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది సీనియర్ విద్యార్థులు కళాశాల లో నూతనంగా జాయిన్ ఐన జూనియర్ విద్యార్థులకి ఇచ్చే స్వాగత కార్యక్రమ మని ప్రతి ఒక్కరూ మంచిని అలవర్చుకొని దరిపల్లి క్యాంపస్ నందు రిసోర్సెస్ అనగా ఫాకల్టీ, లైబ్రరీ, గేమ్స్, స్పోర్ట్స్, ఎన్ సీ సీ మరియు స్టార్ట్ ఆఫ్ ది ఫెసిలిటీస్ నీ అందిపుచ్చుకోవాలని తద్వారా ఉన్నత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు.ప్రతిభ ఉండి 75 శాతం కన్నా ఎక్కువ మార్కులు డిగ్రీ కోర్సులో సాధించిన విద్యార్థినీ విద్యార్థులు తమ కళాశాలలో ఐసెట్ ద్వారా జాయిన్ అయితే విద్యార్థిని విద్యార్థులకు కళాశాల నందు యూనివర్సిటీ కి చెల్లించే ఫీజులు మరియు ఎగ్జామినేషన్స్ మరియు ఇతర ఫీజులు అన్నియు కూడా మెరిట్ స్కాలర్ షిప్ క్రింద కళాశాల నుంచి అందచేయగలమని దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ఈ సందర్భంగా అందరికీ తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల కి విచ్చేసిన కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ సీనియర్స్ ఇచ్చే స్వాగతసత్కరలికి జూనియర్ విద్యార్థిని విద్యార్థులు తీసుకుంటూనే వారి నుంచి మంచిని నేర్చుకొని తద్వారా మంచి అవకాశాలు అంది పుచ్చుకునేందుకు కళాశాల పూర్వ విద్యార్థుల అలుమ్ని కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా టాప్ ఏం ఎన్ సీ కంపెనీ లలో ఉద్యోగాలు సాధించవచ్చు అన్నారు.ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ ఫ్రెషర్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరిని పలకరించటం వలన మీ క్యారెక్టర్ మెరుగు పరచుకోవచ్చని అందరికీ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల కి విచ్చేసిన దిశ టీం చైర్మన్ రేవతి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తోటి వారితో మంచిగా మెలగాలని, తల్లిదండ్రులను, తోటి విద్యార్థిని విద్యార్థులను, గురువులను, పెద్ద వారిని అందరూ గౌరవించాలని కోరారు.ఈ సందర్భంగా డి డి యూ జే కె వై ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్యాంపస్ నందు చదువుతో పాటు ఆట పాట ల లో కూడా రాణించాలని కోరారు.ఫ్రెషర్ డే కార్యక్రమంలో ఫ్రెషర్ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, వినోదం, స్కిట్, సోలో, గ్రూప్ డాన్స్ మరియు ఆటలు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు చేసి జూనియర్ విద్యార్థులకు మార్గ నిర్దేశకులు అయ్యారు. ఈ కల్చరల్ కార్యక్రమంలో దసరా సందర్భంగా నృత్యం పౌర్ణమి సోలో మరియు అమ్మవారి గ్రూప్ డాన్స్ ద్వారా అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, కళాశాల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, అలాగే కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానసరాజ్, నవీన్, శ్రీనివాస్, రవి కుమార్, వెంకట్రావు లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.






# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## –పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పేకాట స్థావరంపై వియం బంజర్ పోలీసులు దాడి చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెనుబల్లి మండలం, పాత కారయ గూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న ఏఎస్ఐ సత్యనారాయణ తన సిబ్బందితో సోమవారం పేకాట స్థావరం దాడి చేశారు. పోలీసులు పేకాట ఆడుతున్న వారిని పట్టుకోడానికి ప్రయత్నించగా పోలీసులను చూసి జూదగాళ్లు పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని వెంబడించి దొరికిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన వారు అక్కడ నుండి పరారైయ్యారు. పట్టుబడ్డ ఇద్దరు నుండి రూ.2500, అక్కడ ఉన్న 04 మోటారు సైకిల్ లను, 52 పేకలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కి తరలించారు. పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పర్రైనా మిగతా పేకాట రాయుల్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# సిపిఎం పార్టీ అభివృద్ధికి వ్యతిరేకం కాదు.

# అభివృద్ధిని స్వాగతిస్తాం.

ఎర్రుపాలెం, సూర్య మెజర్ న్యూస్ :-

అక్రమ గ్రావెల్ తోలకాలు జరుగుతుంటే అధికార పార్టీ నాయకులు ఆపాల్సింది పోయి... సిపిఎం పార్టీ నాయకులను విమర్శిస్తారా... అని, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, మధిర నియోజకవర్గం కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దివ్యల వీరయ్య అన్నారు.సోమవారం జమలాపురం నుండి ఎర్రుపాలెం తహశీల్దార్ కార్యాలయం వరకు ఏడు కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. తొలుత పాదయాత్రను ఎర్ర జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు కళ్ళు తెరవాలని, హద్దు అదుపు లేకుండా అక్రమంగా మైనింగ్ రవాణా జరుగుతుంటే ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా కానీ, సిపిఎం పార్టీని విమర్శించటం మానుకోవాలని అన్నారు. అభివృద్ధిని స్వాగతిస్తామని సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం తహశీల్దార్ ఉషా శారదకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ప్రధాన కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, గుమ్మ ముత్తయ్య, ఎస్. నరేష్,గొల్లపూడి కోటేశ్వరరావు, హనుమంతరావు, సకుర్తి సంజీవరావు, గామాస్ జోగయ్య, ఆంగోతు వెంకటేశ్వర్లు, రామిశెట్టి సురేష్,దూదిగం బసవయ్య, బేత శ్రీనివాస్,నాగేశ్వరరావు, నాగుల్ మీరా, గొర్రాజు రాములు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

## బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన.



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- బిజెపి ఆధ్వర్యంలో సోమవారం అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు తో బిజెపి నాయకులు కలిసి, బనిగండ్లపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లను కలిసి విష జ్వరాలపై డాక్టర్లతో మాట్లాడినారు. వర్షాకాలం సీజన్ లో మలేరియా, టైఫాయిడ్,డెంగ్యూ, బారిన పడకుండా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు. హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని హాస్పటల్ సిబ్బందిని కోరారు. సందర్భంగా డాక్టర్ల సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కత్తి రవి, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కాలసాని రాంబాబు, పాడిబండ్ల వెంకట్రావు, వెంకటకృష్ణ, గోపికృష్ణ మందలపు గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాలధార గద్దర్ యాది లో పాట అనే పాటల పుస్తకంలో కొమ్ము రమేష్ పాట



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హిమాయత్ నగర్ ముగ్దుం భవన్. పాలధార గద్దర్ యాదిలో పాట అనే పాటల సంకలనంను ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం సార్ ప్రొఫెసర్ కాసిం సార్ అల్లం నారాయణ ప్రముఖుల చేతులు మీదుగా ఈ పాటల పుస్తకాన్ని అందడం జరిగింది ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం తిరుమలాపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కవి రచయిత గాయకులు కొమ్ము రమేష్ రాసిన పాట ముద్రించడం జరిగింది గద్దర్ ఫౌండేషన్ సూర్యం సారధ్యంలో ఈ సంకలనం రూపొందించుకుంది ప్రజాయుద్ధ నౌక మా గద్దర్ అన్నఓ ప్రజా సమస్యలపై పోరాటపాటవో అనే పాటను ఖమ్మం జిల్లా కొమ్ము రమేష్ రాశారు ప్రముఖ కవుల రచయితల సరసన ఈ పాటకు చోటు దక్కటం నా అదృష్టంగా భావిస్తున్నానని కొమ్ము రమేష్ అన్నారు నా ఎదుగుదలకు సహకారాన్ని ఇచ్చిన నా శ్రేయోభిలాషులు కళాకారులు మిత్రులకు ఆత్మీయ స్నేహితులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు రానున్న రోజుల్లో మరిన్ని పాటలు రాస్తానని ఈ పాట నాపై మరింత బాధ్యతను పెంచిందని కొమ్ము రమేష్ మాట్లాడారు ఈపాటే కాదు గతంలో ప్రస్తుత ప్రభుత్వాలపై సంక్షేమ పథకాలపై కొమ్ము రమేష్ పాటలు రాసి పాడాను అన్నారు

## లలిత త్రిపుర సుందరి గా అమ్మవారి దర్శనం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. బతుకమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలోని బాలు స్వామి శ్రీకృష్ణ మందిరంలో బ్రతకమ్మ వేడుకలను ప్రారంభించారు. లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానవ కోటి శాంతి జీవన భక్తి మార్గంలో అమ్మవారి ఆశీస్సులు కలగాలని వేదమంత్రాలతో పండిత పూజారులు శాంతి హోమం నిర్వహించారు.లలిత త్రిపుర సుందరి అమ్మవారిని భక్తులు కనులారా దర్శించి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాదం ప్రారంభించారు.

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**
**-ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం**

ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం డిప్యూటీ సీఎం ముదిగొండ మండలంలో పర్యటించి యడవల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, యడవల్లి ఎస్సీ కాలనీలో 68 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాదాపురం ఎస్సీ కాలనీలో 31 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ముదిగొండ గ్రామం ఎస్సీ కాలనీలో 59.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గ ప్రజల కోరికలు అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల జమ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రేషన్ కార్డుల జారీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన నిరు పేదలందరికి రేషన్ కార్డు అందిస్తున్నదని, ఇప్పటి వరకు 11 లక్షల పైగా పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు, పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు మెరుగైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు లో యంగ్ ఫర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన దేవీనవ రాత్రోత్సవాలు





తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- ఆధ్యాత్మిక శోభతో తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పిండిప్రోలు లో జరిగిన అమ్మవారి పూజలలో యంగ్ ఫర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల్లో, మండపాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కలశ స్థాపన కార్యక్రమాలను అర్చకులు వేద మంత్రాలతో నిర్వహించారు. అమ్మవారికి ఈ తొమ్మిది రోజుల పాటు జరిగే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నరని, స్థానిక ప్రజలు, ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి సహకరిస్తున్నా వారికి కృతజ్ఞతలు తెలిపారు నవరాత్రులు ముగిసే వరకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, శాంతి, శ్రేయస్సును తీసుకురావాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి భక్తుని పైన ఉండాలని యంగ్ ఫర్ యూత్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పిండిప్రోలు యంగ్ ఫర్ యూత్ సభ్యులు పూజల మహేందర్ నాయిని నాగేశ్వరరావు పరికపల్లి సురేష్ జాల గణేష్ గుంత గాని మహేష్ దొంతగాని మహేందర్ చల్లా సురేష్ చామకూరి ఉపేందర్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి 'సీఎం రిలీఫ్ ఫండ్'

**– కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు 'కందుల'**



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు అన్నారు. మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో ఆదివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన రూ 2,06,000 ల చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుంగా రాములు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు లతో కలిసి ఏడుగురు లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కందుల పాపారావు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి పథకాలతో అన్ని వర్గాల ప్రజల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటును అందించే విధంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మరీదు బరకయ్య మరీదు వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపురసుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం.





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయ కోదండరామ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో దేవీ నవరాత్రులు శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీ వేదాంతం రాద కృష్ణమాచార్యులు మొదటిరోజు అమ్మ వారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వ హించి భక్తులకు దర్శనం కల్పిం చారు. మహిళలచే కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విగ్ర హ దాతలు యన్నం. వెంకటరామిరెడ్డి, ఆదెమ్మ, వారి మనమరాలు ఎన్నారై శీలం.అనూషగోపిరెడ్డి, గ్రామ పెద్దలు వెన్నపూస సుధాకర్ రెడ్డి, పత్తి. అప్పారావు, బండి వెంకటేశ్వరరావు, వసుమర్తి. శ్రీనివాసరావు, జవాజి హనుమంతరావు, శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు జంగా.గుర్నాథ్ రెడ్డి, దండమూడి సతీష్, తల్లపురెడ్డి. అయ్యప్ప రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి...

### -బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు






**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఖమ్మం రూరల్ తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఖమ్మం జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెల్ఫేర్ బోర్డు లో జరిగిన అవినీతిని వెలికితీయాలని కోరుతూ సోమవారం ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో దిక్కుమొక్కు లేని ట్రెయిల్ బ్లేజర్ అనే ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి 346 కోట్లు రూపాయల నిధులు మంజూరు చేయడం సిగ్గుచేటన్నారు.ఆ కంపెనీ మూలధనం కేవలం మూడు కోట్ల రూపాయలు మాత్రమేనని,అటువంటి కంపెనీకి వెల్ఫేర్ బోర్డుకు సంబంధించిన 346 కోట్ల రూపాయలను రెండు రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించడం దుర్మార్గమైన చర్య అన్నారు.
వెంటనే ఆ నిధులను వెల్ఫేర్ బోర్డులో తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు చెమటోడ్చి సంపాదించిన సొమ్మును బీమా రూపంలో దాచుకుంటే,ఏసీ గదుల్లో కూర్చున్న పెద్దలకు కోట్ల రూపాయలు అప్పనంగా అప్పగించడం హేయమైన చర్య అన్నారు.ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెల్ఫేర్ నిధులను తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న అన్ని రకాల క్లెయిమ్ లను పరిష్కారం చేయాలన్నారు. కార్మికులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వమైనా ఎక్కువ కాలం మనుగడ సాధించలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు దోనోజు లక్ష్మయ్య,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు,యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మేడికొండ నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు పూరెల్లి రాములు,కాసాని వెంకన్న,సారిక లింగయ్య, చెరుకుపల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండలం లో మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు సోమవారం ధర్నాకు దిగారు. కుటుంబాలను పోషించుకోవడం కష్టమైపోగా, అద్దె, పిల్లల చదువు ఖర్చులు, వైద్య వ్యయాలు భరించలేని పరిస్థితి నెలకొన్నందున తక్షణ చర్యలు తీసుకుని జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తిరుమలాయపాలెం మండలంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ వర్కర్లు ఆందోళన చేపట్టారు. ప్రతిరోజు కష్టపడి పనిచేస్తున్నా మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. ఇంట్లో చిన్న చిన్న పిల్లలున్నారు, అద్దెదారుల ఒత్తిడి ఉంది, బజార్లో సరుకులు కొనే స్థితి లేదు. మేము పని చేస్తున్నామా లేక ఉచిత సేవ చేస్తున్నామా అన్న సందేహం వస్తోంది" అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు శుద్ధమైన తాగునీరు సరఫరా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తరచూ చెప్పుకుంటున్నా, దాన్ని నడిపిస్తున్న కార్మికులు మాత్రం వేతనాల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం పట్ల కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కార్మిక సంఘం నేతలు దామల్ల భరత్, పల్లి ఉపేందర్, పసలాది అన్వేష్ మాట్లాడుతూ, "ప్రాజెక్ట్‌లో కష్టపడుతున్న వర్కర్లే జీతాలు లేక జీవనోపాధి కోసం రోడ్లపైకి రావడం దారుణం. తక్షణమే వేతనాలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం" అని హెచ్చరించారు. ధర్నా ప్రదేశానికి చేరుకున్న కొందరు ప్రజా ప్రతినిధులు కూడా కార్మికుల సమస్యలను వినిపించారు. "మిషన్ భగీరథ ప్రాజెక్ట్ రాష్ట్ర గర్వకారణం. దాన్ని నిలబెట్టేది వర్కర్లే. వారికి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదు. ప్రభుత్వమే వెంటనే జోక్యం చేసుకుని బకాయిలను చెల్లించాలి" అని వారు పేర్కొన్నారు. జీతాల సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది వర్కర్లు ఈ ధర్నాలో పాల్గొనగా, పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.మిషన్ భగీరథ జేఏసీ వర్కర్లు జీతాల ఇవ్వక పై అధికారులకు తెలియపరిచిన మూడు నెలలు కావస్తున్న కూడా ఇంతవరకు జీతాలు ఇవ్వలేదని, ధర్నాకు దిగిన వర్కర్లపై బెదిరింపులకు దిగుతున్నారు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు మిషన్ భగీరథ వర్కర్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దామెల్ల భరత్, పల్లి ఉపేందర్, ఎస్.కె సైదు మీరు, మల్లికార్జున్, రవి, పసలాది అన్వేష్, వెంకన్న, శ్రీను, నాగేశ్వరరావు, కిషన్, తదితరులు పాల్గొన్నారు,

## శాస్త్రీయ భావాల వైపు ప్రజలను మరల్చాలి

### - జెవివి కృషి అభినందనీయం
### -జెవివి జిల్లా ప్లీనం లో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.చంద్రశేఖర్ రావు
### - సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్ ఆర్.వి. ఫణీందర్






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
శాస్త్రీయ భావాల వైపు ప్రజల్ని మరల్చాల్సిన అవసరం ఎంత గానో ఉందని, అందుకు జెవివి చేస్తున్న కృషి అభినందనీయమని ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక జిలా ప్లీనం ప్రారంభ సభ జిల్లా అధ్యక్షుడు వి.మోహన్ అధ్యక్షత న ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు ప్రారంభోపాన్యాసం చేశారు. మూఢ నమ్మకాల వంటి దురాచారాల పట్ల ప్రజల్ని చైతన్య పరచాలన్నారు. ప్రతి చిన్న విషయానికి గొడవలు పడి కేసుల దాకా వెళు తున్నారని, వారికి చైతన్య న్యాయం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టికల్ 31 ఏ ప్రకారం 1995 నుండి న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఇవి మండలం నుండి సుప్రీంకోర్టు వరకు ఉంటాయన్నారు. పేదలకు, న్యాయ వాదులు కూడా ముందుకు రాని కేసులలో కూడా న్యాయ సహాయ కేంద్రాలు న్యాయ సహాయం చేస్తాయన్నారు. వీటిని అందరూ వినియోగించుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్.ఆర్.వి ఫణీందర్ మాట్లాడుతూ మనిషి ఆశ, భయం అనే శక్తులు ఎప్పుడూ పిడిస్తుంటాయని , వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ వాడేటప్పుడు వ్యక్తిగత వివరాలను ఎప్పుడు పడితే అప్పుడు, ఎవరికి పడితే వారికి ఇవ్వ వద్దని సూచించారు. అందరూ మాస్కడ్ ఆధార్ కార్డులను వాడాలన్నారు. దీని వల్ల సైబర్ నేరాలు జరుగబోవన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం కె.రాములమ్మ, వి.సునంద, వి.మోహన్ అధ్యక్ష వర్గంగా జరిగిన ప్లీనంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు చెలిమల రాజేశ్వర్, రాజా దిశానిర్దేశం చేశారు. కార్యదర్శి కె.రామారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం 7 సబ్ కమిటీల కన్వీనర్లు నివేదికను ప్రవేశపెట్టారు. తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, సార్వత్రిక విద్యా విధానం, పర్యావరణం, ఆరోగ్యం, లీగల్ అడ్వైజరి అంశాలపై ప్రవేశపెట్టిన తీర్మాణాలను ప్లీనం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లెం పాటి వీర భద్రరావు, మచ్చా సూర్యనారాయణ, వంజాకు లక్ష్మి నారాయణ, కోశాధికారి ఎల్.వి. రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్. శ్రీనివాస్, ఆర్.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు

- గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి
-ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు
-ప్రత్యేక ఆకర్షణగా పది అడుగుల బతుకమ్మ
- ప్రారంభించిన ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,
-కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతిమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ
-ముందుడి నడిపించిన అధికారుల సతీమణులు



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండల కేంద్రంలోగ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకింది. కోటి వెలుగులై విర పూసింది. అవనిమీదికి వంగిన పూల సింగిడిగా మారింది. రంగుల రంగుల పూల హంగులై బతుకమ్మ నాట్యమాడింది. తీరొక్క పువ్వులతో కలబోత కనువిందు చేసింది. చిత్తూ చిత్తూల బొమ్మగా శివుడీ ముద్దుల బొమ్మగా బతుకమ్మ పూజలందుకుంది. పాఠశాలంతా పూలవనంలా మారింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి ఆడి పాడగా పాఠశాల మార్మోగింది. బతుకమ్మ సంబురాలు సంస్కృతి సంప్రదాయలకు అద్దం పట్టాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. ఖమ్మ ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతీమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మండల అధికారుల సతీమణులు బతుకమ్మకు పూజలు చేసి ఆడి పాడారు. బతుకమ్మలతో పాఠశాల కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్తుటం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం.. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ రెయిన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా.. ప్రకృతిని ఆరా ధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హోరెత్తించారు. 'చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా'..! 'ఏమేమి పువ్వప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయోప్పునే గౌరమ్మా..! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా.. తంగేడి కాయొప్పుదే గౌరమ్మా'.. అంటూ ఆడి పాడి సందడి చేశారు. పది అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం ఊరిచెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామచారి, కూసుమంచి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాడెంట్ , సెక్రటరీ పారుపల్లి రమేశ్, అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ ,ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు,శేఖర్ రెడ్డి, నాజియా విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులుపంపిణీ చేసిన:-

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా సూర్య ఆర్సి ::

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ... వైరా నియోజకవర్గంలో పేద ప్రజల సంక్షేమం కోసం వారి యొక్క అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుంటే వాటన్నిటిని ఈ నియోజకవర్గాల్లో పరిపుష్టగా అమలుపరుస్తూ... దాంతో భాగంగా నియోజకవర్గ అభివృద్ధిని ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి పదాలలో నడుపుకుంటూ ప్రజల సంక్షేమమే ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంటే మన నియోజకవర్గంలో ప్రతి ఒక్క పేదవారికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలో మీ అందరి సహకారంతో నేను ఈరోజు మీ అందరికీ సేవ చేసే భాగ్యం నాకు కలిగింది ఈరోజు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు నియోజకవర్గంలో కూడా ఇన్నిసార్లు పంచారు అనేది లేదు త్వరితన మీ అందరికీ అందించాలని నా ఉద్దేశం ఇది మీ యొక్క అమూల్యమైన ఓటు నా కేసి నన్ను ఈ రోజు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మీ అందరికీ రుణపడి ఉంటానని మీ అందరి సంక్షేమమే నా లక్ష్యం అని సందర్భంగా.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హాస్పటల్లో ఇబ్బంది పడి ఆర్థిక స్తోమత ఆరోగ్యం మెరుగుపరటానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందిస్తాను ఆర్థిక సహాయాన్ని ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఉండటం జరుగుతుంది దాంతో భాగంగా ఎంతోమందికి నిమ్స్ హాస్పటల్లో వైద్యం నిమిత్తం ఎల్ఓసిలు అందించి మరి ఆరోగ్యం మొరుగుపడటానికి సహకరించటం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, దాసరి దానియేలు, దెబ్బల సౌజన్య, బోళ్ళ గంగారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చ బుజ్జి, పమ్మి అశోక్, దర్నా రాశేఖర్, జవ్వాజి నాగరాజు, తెళ్ళురి వీరయ్య, జయరాజు, నాగనబోయిన కృష్ణ, తోటకూర గోపి తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ గురుకుల కళాశాలకు నూతన ప్రహరీ గోడను నిర్మించాలి

-కళాశాలలో చదువుకుంటున్న ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు రక్షణ కల్పించాలి
-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్
-డిఆర్ఓ పద్మశ్రీకి వినతి పత్రం



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే ఒప్రజావాణిఊ లో జిల్లా రెవెన్యూ అధికారిని పద్మశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత నెలలో కురిసిన అకాల వర్షాలకు ఖమ్మం కొత్త బస్టాండ్ పక్కన ఉన్న అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రహరీ గోడ కూలిపోయిందని ఈ ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని ప్రహరీ గోడ కూలిపోయిన రోడ్డు రాత్రి వేళలో నిర్మానుష్యంగా ఉంటుందని ఆకతాయిలు త్రాగుబోతులు మాదకద్రవ్యలు సేవించేవారు అందరూ ఈ రోడ్డుపైనే నిత్యం సంచరిస్తూ ఉంటారని గతంలో కూడా ఈ ఆకతాయిల వలన ఆ కళాశాలలో చదువుకునేవారు ఇబ్బందులకు గురయ్యారని. కాబట్టి కళాశాలలో చదువుకునే విద్యార్థినులు ఇంటర్మీడియట్ స్థాయిలో ఉన్నటువంటి పెద్ద విద్యార్థులు ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ గురుకులాల అధికారులు తక్షణమే స్పందించి కళాశాలకు నూతన ప్రహరీ గోడ ను మంజూరు చేయాలని అన్నారు. అంతేకాకుండా ప్రహరీ గోడ కూలిపోయిన వైపున మురుగునీటి కాలువ కూడా ఉంటుందని ఇక్కడ నిత్యం సంచరించేటువంటి పందులు కుక్కలు గోడ కూలిపోయిన ప్రదేశం నుండి లోపలికి సంచారిస్తున్నాయని దాని వలన విద్యార్థులు అనారోగ్యాలకు కూడా గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. కళాశాల చుట్టూ ఉన్నటువంటి ప్రహరీ గోడ సైతం శిదిలావ్యవస్థలో ఉన్నదని దానిని కూల్చి నూతన ప్రహరీ గోడను ఎత్తు పెంచి . తక్షణమే నూతన ప్రహరీ గోడను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు నగర నాయకులు వినోద్ లోకేష్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా దేవినవరాత్రులు ప్రతిపల్లెలో ప్రారంభం

-పూల మాలలతో అలంకరించి ఆనందంగా జరుపుకోవాలి
-పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

పల్లెల్లో నవరాత్రులు ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఆటపాటలతో ప్రతిరోజు మహిళ లందరూ కూడుకునే కార్యక్రమాలలో దేవుడు చల్లగా చూడాలని కోరారు.శక్తి స్వరూపి,దుర్గామాత అందరికీ ఆనందం కలిగించి నడిపించాలని కోరారు. దసరా సందర్భంగా నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సంతోషించాలని కోరారు. ప్రతి పల్లెలో దుర్గామాత ప్రజలందరినీ సుఖ సంతోషాలతో నడిపించాలని కోరుకున్నారు.

# మున్సిపాలిటీ సమస్యలపై సిపిఐ(ఎం) పోరుబాట




**-100కోట్లనిధులువేంటనేవిడుదల చేయాలి**
**-సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేస్తాం.**
**-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**
**-వందలాది మంది ప్రజలతో మున్సిపాలిటీ వద్ద భారీ ధర్నా, వినతి**
**-సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాము**
**-వైరా మున్సిపాలిటీ కమీషనర్ గురులింగం హామీ**

**వైరా సూర్య ఆర్ సి ::**

సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని ఎర్ర దండు పోరుబాట పట్టారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో చేసిన సర్వేలో ప్రజలు తెలిపిన పలు రకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వైరా మున్సిపాలిటీ వద్ద వందల సంఖ్యలో ప్రజలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఎర్పడిన తర్వాత అన్ని రకాల పన్నులను పెంచి వసూలు చేస్తున్నారు. కానీ కనీస మౌలిక సదుపాయాలు కూడా అభివృద్ధి చెయ్యటం లేదని, ప్రధానమైన రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, కనీసం శ్మశాన వాటికల లాంటి సమస్యలు కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన 100 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం వేంటనే విడుదల చేయాలని, అదికారులు వెంటనే స్పందించి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ప్రజలను సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం హెచ్చరించారు. అనంతరం సర్వేలో గుర్తించిన సమస్యలు మధిర, తల్లాడ ఆర్ అండ్ బి రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలి, ఇందిరమ్మ కాలనీ వద్ద వాగుకు కరకట్ట నిర్మించాలి, పల్లిపాడు డబల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద శాశ్వత సైడ్ డ్రైనేజీ నిర్మించాలి, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి, సత్రం బజార్ రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ నిర్మించాలి, కమ్యూనిటీ హాల్ నిర్మించాలి, గిరిజన భవన్, షాదిఖానా నిర్మాణం పూర్తి చేయాలి, హనుమాన్ బజార్ శ్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలి, సోమవారంలో శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి, గండగలపాడులో శ్మశాన వాటికను నిర్మించాలని, సొసైటీ వద్ద పార్క్ ఏర్పాటు చేయాలి, కరెంటు లైన్లు, మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలి, పెండింగులో ఉన్న రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రధానమైన డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు నిర్మించాలని, నివాస గృహాలు అన్నింటినీ అన్ లైన్ లో నమోదు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని మున్సిపాలిటీ కమిషనర్ గురులింగంకు వినతి పత్రాన్ని అందజేశారు. అదికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమీషనర్ గురులింగం స్పందిస్తూ తన పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలను పై అదికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, కొణిజర్ల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, నాయకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, రాచభంటి భత్తిరన్న, బాజోజు రమణ, అనుమోలు రామారావు, కామినేని రవి, షేక్ నాగుల్ పాషా, మల్లెంపాటి రామారావు, సంక్రాంతి పురుషోత్తమరావు, ఓర్పు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, భూక్యా విజయ, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి చంద్రశేఖర్, షేక్ జమాల్ సాహెబ్, అమరనేని కృష్ణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, కొత్త సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు

**-11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తెచ్చాం**
**-అధికారులు ప్రజల ప్రతి పైసాకు జవాబుదారీగా ఉండాలి**
**-ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వెల్లువలా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం ముదిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మొత్తం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కే కాదు రాష్ట్ర ప్రగతికి వేస్తున్న పునాదులను చూసి జిల్లా స్థాయి నాయకులే కాదు శాసనసభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయి అంటే 10 సంవత్సరాలు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడు తున్నారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తాయని భావించి శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. దురదృష్టకరం 10 సంవత్సరాలు ఈ రాష్ట్రం కెసిఆర్ కుటుంబం చేతిలో బందీ అయింది అన్నారు. ఆర్థికంగా, పాలన వ్యవస్థ ను పది సంవత్సరాల్లో విధ్వంసం చేశారని అన్నారు. వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని తెలిపారు. వ్యవస్థలను ఎత్తివేసి, వారు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది, 24 గంటలు పనిచేసిన ఈ వ్యవస్థలను సర్ ఇది ఎందుకు సమయం సరిపోని పరిస్థితి నెలకొంది అన్నారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిసాం అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో నెలకు 11 వేల కోట్లు వడ్డీలు కట్టడానికే సరిపోయింది అన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలి ఆర్థిక వ్యవస్థ గాడిలో పడాలి అన్న సంకల్పంతో 26 వేల కోట్ల అప్పును గత పాలకులు 11.50 శాతంతో తీసుకువస్తే ఆ వడ్డీ రేటును 8 శాతానికి తగ్గించాం అన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసిన పన్ను చెల్లిస్తున్నారు వారి పన్నులతోనే అధికారులు ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నాం, గత పాలకులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం ఈ రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు, ఉద్యోగ వ్యవస్థ జవాబుదారీగా ఉండాలి అన్నారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన 15 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పోయారు మా ప్రభుత్వం రాగానే నెలకు 700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని తెలిపారు.గత పది సంవత్సరాలు అభివృద్ధి అంటే ఏమిటో తెలియని పరిస్థితి ఉపాధి హామీలో భాగంగా 100 రోజుల పనిలో చేపట్టే కార్యక్రమాలకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించే వారిని విమర్శించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో ఒక బడి ఒక రోడ్డు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాష్ట్ర ప్రజలకు దక్కలేదు అన్నారు. కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనే నిర్మించాం కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టు కట్టలేదు, అటు గోదావరిపై లక్ష కోట్లు అప్పు తెచ్చి కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు కుంగి పోయింది అన్నారు. లక్ష కోట్ల అప్పు తెచ్చారు అవి ఏమైపోయాయో ఎవరికీ తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఉంది అన్నారు. దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు గత పాలకులు చంపేశారు, తిరిగి ఆ ప్రాజెక్టుకు ప్రజా ప్రభుత్వం జీవం పోస్తుందని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చింది సరదాగా ఉందాం, నియోజకవర్గ ప్రజలతో సమయం కేటాయించి తిరుగుదాం అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే కడుపు తరుక్కుపోతుంది. ఏ ఒక్క నిమిషం వృధా చేసిన రాష్ట్రానికి నష్టం చేసిన వారం అవుతాం అని భావించి యావత్ క్యాబినెట్ సభ్యులు రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నారు.ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నాను, అందుకే మధుర నియోజకవర్గ ప్రజలకు వారు కోరుకున్న మేరకు సమయం కేటాయించలేకపోతున్నానని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మధుర నియోజకవర్గ ప్రజల విలువైన ఓటును వినియోగిస్తున్నానని అన్నారు. తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా కార్యక్రమం కింద రైతుల ఖాతాల్లో జమ చేసి దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించింది అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించింది అన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం, పేదవాని కళ్ళల్లో ఆనందం చూసి ఇందిరమ్మ ప్రభుత్వం తన్వాయం చెందుతుంది అన్నారు. పంటలకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యం సాగు చేసిన రైతులకు కింటాకు 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత కలలను సాకారం చేసేందుకు సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 56వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మరో 30 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించాలని నిర్ణయించి మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21,635 కోట్లు పొట్టి లేని రుణాల మొత్తం మహిళా సంఘాలకు అందజేశామని తెలిపారు. రాష్ట్రంలోని లక్షలాది బిడ్డల చదువు ప్రజా ప్రభుత్వం బాధ్యత, రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల డైట్ చార్జీలను 40% కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి ఉచితంగా ప్రపంచ స్థాయిని విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో పాఠశాలను 200 కోట్లతో నిర్మిస్తున్నామని రాష్ట్రంలో ఒకేసారి 14 పాఠశాలల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన మనీషాకు ఘనసత్కారం.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** చింతకాని సూర్య మెజర్ న్యూస్ మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థిని గార్లపాటి మనీషా తొలి రౌండ్ లోనే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది.మనీషా శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థి కావటంతో పాఠశాలలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెను శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఆమె మున్ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ సూచించారు. ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి ప్రభుత్వ కళాశాలలో మొదటి కౌన్సిలింగ్ లోనే ఉచిత సీటు లభించటం గర్వకారణమన్నారు. వైద్య విద్యలో రాణించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని బోడేపూడి కిరణ్ సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్ ఉపాధ్యాయులు రేణుక, పార్వతి, సురేష్, కిరణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు నడుమ మొదటి రోజు పూజలు ప్రారంభం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 22 :**

మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రహదారి వెంబడి వేచి ఉన్న శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం నందు దేవి శరన్నవ రాత్రులు మొదటి రోజు భక్తులు నడుమ పూజలను అర్చకులు సోమవారం ప్రారంభించారు అనంతరం అమ్మవారి సన్నిధిలో కలషా స్థాపన పూజ మరియు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అష్టోత్తర నామ పారాయణం మొదలు వాటిని ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు వివిధ గ్రామాల భక్తులు అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ప్రజావాణి'కి వినతుల వెల్లువ



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మండల ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి అర్జిదారులు సంబంధిత అధికారులకు తమ గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతులను ప్రజావాణి అధికారులకు అందించారు. మండలంలోని చప్పట్లపాలెం గ్రామంలో పాత చెరువు కట్ట కి వెళ్లే రహదారి, ఎన్ఎస్పి కాల్వ కట్ట రహదారి ఆక్రమణకు గుం౯య్యాయని, పంట పొలాలకు వెళ్లే రైతులను వెళ్ళనీయకుండా ఆక్రమణదారులు అడ్డుకుంటున్నారని సంబంధిత అధికారులు ఆ ప్రదేశానికి వచ్చి విచారణ జరిపి రైతులు అట్టి రహదారులను వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని తహసిల్దార్ మద్దెల రమాదేవికి అందించిన వినతి పత్రంలలో పేర్కొన్నారు వినతి పత్రములు అందించిన వారిలో రైతులు ధారగాని నారాయణ, బోయినపల్లి నరేష్, సంపసాల రామారావు, నంజాల నాగేశ్వరరావు, తుపాకుల నరేష్ లు వున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వెల్లువలా కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

# టియుసిఐ అనుబంధం ఆధ్వర్యంలో సింగరేణి కన్వీనియన్స్ డ్రైవర్ల సమ్మె

-ఇల్లందు జిఎం ఆఫీస్ ముందు ధర్నా
-ఆగిపోయిన వాహనాలు
-సంఘీభావం తెలిపిన ఐఎన్ టియుసి, ఏఐటియుసి నాయకులు



ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)-ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి వాహనాల డ్రైవర్లు తమ సీఎం పీఎఫ్ లెక్కలు చెప్పాలని విధులు బహిష్కరించి జిఎం ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు.ఈ ధర్నా 3 గంటల పాటు జరిగింది. భూక్య రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో అద్దె వాహన డ్రైవర్లు తమ రెక్కలు ముక్కలు చేసుకుని చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారని ఆ చాలీచాలని జీతంలో సీఎం పిఎఫ్, ప్రతినెల 10,000, 9,000, 7,500,12 గంటల డ్రైవర్లకు 16 గంటల డ్రైవర్లకు 8 గంటల డ్రైవర్లకు ప్రతినెలా కట్ చేస్తున్నారని ఈ డబ్బులు వారి యొక్క సీఎం పిఎఫ్ ఖాతాలో జమ కాకపోవడం వలన ఆందోళనకు దిగారని వారన్నారు. వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపించకపోతే వారి అకౌంట్లో పైసలు జమ చేయకపోతే ఇది సింగరేణి వ్యాప్తంగా నిరవధిక సమయంగా మారుస్తామని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాకు సంఘీభావంగా ఏఐటిసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు రాజారామ్, ఐఎన్‌టియుసి, కాంట్రాక్ట్ వర్కర్స్ ఇన్చార్జి గోచికొండ సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ సంఘీభావం తెలియజేశారు.అనంతరం జిఎంతో జరిగిన చర్చలు జరిగాయి, ఈ చర్చలలో కన్వీనియన్స్ ఓనర్లు ఆముదాల శ్రీను బొడ్డుపల్లి సతీష్ శ్రీనివాస్ పాల్గొన్నారు డిసెంబరు 31 వరకు వారి అకౌంట్లో జమ చేస్తామని తెలియజేశారు. సీఎం పిఎఫ్ ఆఫీసుకు ఇల్లందు కాంట్రాక్టు కార్మికులతో పాటు ట్రాన్స్పోర్ట్ కన్వీనియన్స్ కార్మికుల డబ్బులు, వివి స్లిప్స్ ఫైనాన్స్ అధికారి చూపించడం వల్ల ధర్నాను విరమించారు. ఈ సమ్మెలో ఇల్లందు జిఎం ఆఫీస్ సీఎస్పీ వర్క్ షాప్ జెకె ఫైవ్ ఓసి కె ఓ సి, వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి వేముల గురునాథం, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు భూక్య రాజేష్ రెడ్డె బోయిన గోపి, ఉట్ల రాజేష్, గుమ్మడి శివ ప్రసాద్ వెంకట్, మధు కారంగుల మధు రాజేష్,జాన్ రాజు కెవిరెడ్డి, పేర్ల రామకృష్ణ, గోపికృష్ణ,పవన్, నరేష్, రమేష్, అస్లాం భాయ్, ఆలీ భాయ్ పాల్గొన్నారు.

# రైతు పొలాలలో 5 విద్యుత్ మోటర్లు చోరీ.

-గత కొంతకాలంగా మోటార్ల వరుస దొంగతనాలు.
-పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు.
-దొంగలను శోధించడం లో పోలీసుల విఫలం.





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-మండలపరిధిలోని మొండికుంట ప్రధాన రహదారి పక్కన ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తమ పంట పొలాల్లో ఉన్నటువంటి మోటార్లను విద్యుత్ మోటాలను దొంగిలించారు. వివరాల్లోకి వెళితే సువల మోరి సమీపంలో వరి పొలాలలో, గుత్తికొండ పాములు, తెడ్డు ఆంజనేయులు, తుక్కాని వెంకటరెడ్డి, జంగిలి భాస్కర్,చంచల వెంకటేశ్వర్లు పంట పొలంలో సుమారు లక్ష రూపాయలు విలువగల మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు తొంగిలించారని.ఈ విషయంపై బాధితులు అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా మండల పరిధిలో, మొండికుంట, మల్లెలమడుగు, రామచంద్రపురం, నెల్లిపాక, గొల్లగూడెం, ప్రాంతాలలో విద్యుత్ మోటార్లను దొంగిలించడంతో, స్థానిక రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మోటార్ల దొంగలను సేవించడంలో పోలీసులు విఫలం కావడంతో, దొంగలు దానిని అనువుగా తీసుకుని ఏదచితంగా వరుస దొంగతనాలకు అలవాటు పడ్డారు. రైతులు తమ పంట పొలాలకు వేసవికాలంలో నీటి కోసం మోటార్లను వినియోగిస్తూ ఉంటారు. ప్రతి ఏటా రైతులు ఆర్థికంగా నష్టపోవడంతో పోలీసులు సంబంధిత దొంగలను సేదించి రికవరీ చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

-పోలీస్ అధికారులు పెట్రోలు నిర్వహించాలి.

విద్యుత్ మోటార్ల దొంగలను గుర్తించి రికవరీ చేయాలంటూ రైతులు.

అదే ప్రాంతంలో గతంలో మోటర్లు పోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఇంతవరకు రికవరీ కాకపోవడంతో, తిరిగి పంట పొలాలకు నీటి కోసం కొత్త మోటర్లు కొనుగోలు చేసి తాను వ్యవసాయం చేసుకుంటుండగా, పోలీస్ అధికారులు పర్యవేక్షణ లోపం, పెట్రోలింగ్ నిర్వహించే పోవడంతో, దొంగలు దీన్ని అనుగా చేసుకొని తరచూ మోటార్లను దొంగిస్తున్నారని, పోలీసు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సంబంధిత రైతులకు న్యాయం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి..



-మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండు ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయిందాన్నారు.. ప్రతిబిఆర్ఎస్ కార్యకర్త స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మామిళ్ళపల్లి రామారావు, ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరావు, నాయకులు పుచ్చకాయల నర్సారెడ్డి, భూపతి నరసింహారావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, పుల్లారావు, రాంబాబు, సత్యం, వెంకటేశ్వరరావు, గోపినాథ్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# దుద్దుకూరి రామారావును పరామర్శించిన టిడిపి నేత అరెం రామయ్య



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,సింగరేణి రిటైర్డ్ అండర్ మేనేజర్ ఆరెం రామయ్య పరామర్శించారు. రామారావు తండ్రి దుద్దుకూరి గోపయ్య ఇటీవల వృద్యాప్యంతో మరణించారు. సోమవారం ఆరెం రామయ్య వెంగన్నపాలెంలోని రామారావు నివాసానికి వెళ్లి గోపయ్య చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలొ తెలుగుదేశం మండల అధ్యక్షుడు కోటం రాజు, మండల నాయకులు చలమల గోవిందు, చావా వెంకటేశ్వర్లు,దుద్దుకూరి లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు ఇచ్చినా హామీలను అమలు చేయాలి



టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)- కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ డిమాండ్ చేశారు.సోమవారం టేకులపల్లిలో షఫీ అధ్యక్షుతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో పట్టణం పల్లె అనే తేడా లేకుండా ఆటో కార్మికులు ప్రయాణికులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కావున ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి రూ 12వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు. లేని యెడల ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో ఆటో యూనియన్ మండల నాయకులు సురేష్, సుధీర్, బాలాజీ, కన్నయ్య, హరిలాల్, చందు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వైభవంగా మొదలైన దసరా వేడుకలు

-బాలత్రిపురసుందరిగా దుర్గమ్మ

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో దేవీ శరన్నవరాత్రుల్లో తొలిరోజు కనకదుర్గ అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవి అలంకారంలో సోమవారము భక్తులకు దర్శన మించింది. బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని ,రెండు నుంచి పదేళ్ల లోపు బాలికలను ,అమ్మవారి స్వరూపంగా భావించి,పూజించి కొత్త బట్టలు పెట్టి , అమ్మవారికి ఆకుపచ్చ, ఎరుపు, పసుపు రంగు చీరలు కట్టి పాయసం, గారెలను నైవేద్యంగా అందించారు. అర్చకులు ముందస్తుగా అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య దంపతుల్ను స్వగ్రామంలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



# స్థానికులు వర్సెస్ చత్తీస్గఢ్, ఒరిస్సా "కూలీ"లు

- పోస్టాఫీస్ అడ్డ వద్ద కూలీల మధ్య ఉద్రిక్తత
- దాడులు చేస్తామంటే సహించేదిలేదు
- వన్ టౌన్ సిఐ కరుణాకర్







కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణంలోని దినసరి కూలీ పని చేసుకునే కూలీల అడ్డా అయిన పోస్టాఫీస్ సెంటర్లో ఉన్నట్లుండి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోస్టాఫీస్ అడ్డా వద్ద స్థానిక కూలీలు, ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి వచ్చిన వలస కూలీల మధ్య సోమవారం తీవ్ర దుమారం చెలరేగింది. స్థానిక యూనియన్ కార్డులు ఉన్న కూలీలు ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి వచ్చిన వలస కూలీపై విరుచుకుపడ్డారు. తమ ప్రాంతంలో కూలీ పనులకు యూనియన్ నిర్ణయించిన ధరలకే కూలీ పనులు చేసుకోవాలని మీరు వచ్చి తక్కువ ధరలకు కూలీలకు వెళ్లడం వల్ల రోజు వారీ పనులు దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కర్రలతో వారిని అడ్డా నుంచి తరిమికొట్టే యత్నం చేశారు. ముఖ్యంగా పనుల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేసిన స్థానిక కూలీలు, బయట రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వాగ్వాదం తీవ్రరూపం దాల్చి కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరికి స్థానిక కూలీలు కలిసి ఛత్తీస్గఢ్, ఒడిశా కూలీలను తరిమేయడంతో పరిస్థితి మరింత ఉత్కంఠగా మారింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను పిలిచి మాట్లాడే ప్రయత్నం చేశారు. అయినా పరిస్థితి చక్కబడకపోవడంతో విషయం వన్ టౌన్ సిఐ కరుణాకర్ వరకూ వెళ్ళింది. వెంటనే స్పందించిన ఆయన ఒక వ్యక్తి నుంచి ఇంకో వ్యక్తికి హాని చేయాలని చూస్తే పోలీసు వ్యవస్థ చూస్తూ ఉరుకోదని స్థానిక కూలీలను గట్టిగా హెచ్చరించారు. విషయాన్ని యూనియన్ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. దేశంలో పుట్టి దేశంలో పెరిగిన ఎవరైనా... ఎక్కడికి వెళ్ళయిన బతకవచ్చని ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి వచ్చిన వలస కూలీలపై దౌర్జన్యం, దాడి జరిగినట్లు తన దృష్టికి వస్తే మాత్రం సహించేదిలేదని హెచ్చరించారు.

## అనుమానిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలి

-గుండాల సీఐ రవీందర్



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారసపడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని గుండాల సీఐ రవీందర్ సూచించారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ముందస్తు చర్యలలో భాగంగా సోమవారం గుండాల పస్రా రహదారి మార్గంలోని నర్సాపురం వద్ద ఎస్సై సైదా రవూఫ్, సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా రాకపోకలు సాగించే ప్రతీ వాహనాన్ని నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగం గా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమా చారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన పోలీస్ వారికీ సమాచారం ఇవ్వాలన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రజలందరికి అందేలా చూడాలి



-చౌక దుకాణం డీలర్లతో సమావేశమైన తహశీల్దార్ మణిధర్.

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని సివిల్ సప్లై డీలర్లతో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మణిధర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రజలందరికి అందేలా చూడాలని, షాపులు సమయ పాలన పాటించాలని ప్రతి నెల మొదటి తేదీ నుండి 15 వ తేదీ వరకు ఇవ్వాలని,డీలర్లు ప్రజలతో సఖ్యతగా ఉండాలని, బియ్యం నిల్వల్లో,రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలు జరిగితే సహించేది లేదని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు కొడాలి వెంకటేశ్వర్లు, మండలంలోని రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని కోయగూడెం ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ బృందం డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గిరిజన శాఖ నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రాజెక్ట్ అధికారి. రాహుల్‌కు వినతి పత్రం అందజేశారు. పోరుబాట యాత్రలో భాగంగా కోయగూడెం ఆశ్రమ పాఠశాలను పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఇటీవలే సందర్శించింది. పరిశీలనలో అనేక సమస్యలు వెలుగులోకి రాగా వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ తెలిపారు. అధికారులు తూతు మంత్రంగా నోటీసులు ఇస్తామనే, పేరుతో చేతులు దులుపుకున్నారే తప్పా, ఎలాంటి పరిష్కారం చూపలేదని విమర్శించారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకుండా ఉండడం, విద్యార్థులు స్నానం చేసే వద్ద దుర్వాసన రావడం, వంటలు చేసేందుకు కట్టెలు వాడకం చేసి గ్యాస్ బిల్లులు తీసుకోవడం వంటి పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పిఓని కలిసిన బృందంలో పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగెల శివ, బానోత్ నరేందర్, మోహన్ తదితరులు ఉన్నారు.

## నేడు ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబిరం




కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని కూలిలైన్, గాజులరాజం బస్తీని అనుసందానిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆయుష్ శాఖ ఆదేశాల మేరకు 10 వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుల చే మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడుతుందని ఆయుర్వేద వైద్య నిపుణులు తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, మధుమేహం, కీళ్ల నొప్పులు, ఆయాసం, దగ్గు జలుబు ఇంకా ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు, స్త్రీ సంబంధిత వ్యాధులకు మందులు ఉచితంగా ఇవ్వబడును . కావున ప్రజల ఈ సదవకాశంను వినియోగించుకోవాలని కోరారు.

## నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయాలి

- పిపీలు, కోర్టు డ్యూటీ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-నేరస్తులకు శిక్షలు పడేలా పోలీసులు కోర్టు డ్యూటీ అధికారులు పని చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అశ్వరావుపేట, మణుగూరు, కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్లలో నమోదైన మర్డర్ కేసుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఘనంగా సత్కరించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మీ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లావణ్య, విశ్వశాంతి, రాజారావు, కోర్టు డ్యూటీ అధికారులు మణుగూరు నుంచి అశోక్, త్రీ టౌన్ నుంచి హేమీలాల్, ఆశ్వరావుపేట నుంచి నాగేశ్వరరావులను శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా లోక్ అదాలత్‌లో అత్యధికంగా కేసులు పరిష్కరించడంలో ప్రతిభ కనబరిచిన సుజాతనగర్ కోర్టు డ్యూటీ అధికారి మోహన్, కొత్తగూడెం 3టౌన్ జేఎఫ్సీఎం కోర్టు డ్యూటీ అధికారి శోభన్‌లను కూడా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి - టిడిపి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, టైమ్ స్కేల్ అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, పూర్తికాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఇల్లందుల నరసింహులు,యాకయ్య,మధు,కృష్ణ నరసయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కాంపెల్లి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతులకు భోజన సదుపాయ కార్యక్రమం





పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- యూరియా బస్తాల కోసం పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్దకు వచ్చే రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైతులకు భోజన వసతి కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణంలోని శ్రీ లక్ష్మీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము రైతుల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. భోజనాలు చేయడానికి వచ్చినటువంటి రైతులకు పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో గల దివ్యశ్రీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని తోట సతీష్ ఉచితంగా మినరల్ వాటర్ ను సప్లై చేశారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ పాల్వంచ సొసైటీ కార్యాలయం వద్దకు దూర ప్రాంతాల నుండి రైతులు యూరియా కోసం వచ్చి మంచినీళ్లు లేక, మధ్యాహ్నం భోజనం లేక ఇబ్బంది పడుతుండటం చూసి కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడిగా ఉన్న తనకు సొసైటీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు ఏదైనా సహాయం చేయాలనె ఉద్దేశంతో గత వారం రోజులుగా మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని కల్పించానని, గత వారం రోజులుగా రైతులకు భోజనం అందించడం తనకు చాలా సంతృప్తిగా ఉన్నదని, ఆరుగాలం కష్టపడి రైతులు ధాన్యం పండించి మన కడుపు నింపుతున్నారని అలాంటి రైతన్న ఆకలితో అలమటిస్తే చూడలేకపోయానని అందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశానని అన్నారు. గత వారం రోజులుగా తాను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి ఈరోజు పాల్వంచ పట్టణంలోని శ్రీ లక్ష్మీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు భోజన కార్యక్రమంలో తాను పాలుపంచుకుంటానని ఈరోజు భోజనాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పాడని అందుకు తాను సరే అనడంతో రైతులకు భోజనాన్ని ఆయన సమకూర్చారని రైతన్నలు ఇబ్బంది పడుతున్నారని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భోజనం అందించినటువంటి పసుమర్తి రాము గారికి రైతుల తరఫున పాల్వంచ సొసైటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో రైతులు ఎక్కడైనా ఇబ్బంది పడితే సమాజంలోని మనలాంటివారు ముందుకు వచ్చి వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ జ్యూవెలరీ మార్ట్ యజమాని పసుమర్తి రాము, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారుమూళ్ల కిరణ్, పూజాల ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర (రవి), తోట లోహిత్ సాయి, గోవాడ గుణ గోవాడ చరిత్, కుంపటి శివ, కూరెల్లి మురళి మోహన్, యాకూబ్, పాండు, ఆదిల్, ఆలీ, చంటి, తోట సతీష్, ప్రణయ్, లక్ష్మణ్, పమ్మి సాయి, అల్లి సాయి, బాలు, రాజు, కోడి జస్వంత్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

-దసరా ఉత్సవాల్లో బతుకమ్మ
- మహిళా శక్తి, ఐక్యతకు ప్రతీక
-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్‌న్యూస్)-

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల భాగంగా రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ,పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, బీసీ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి బతుకమ్మ పూజలో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో ప్రాంగణం అంతా మార్మోగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను, పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అన్నారు.

స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి, ప్రతిభతో కుటుంబ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని, ఇలాంటి సాంప్రదాయ పండుగలు మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో, పరస్పర ఐక్యతను బలపరచడంలో తోడ్పడతాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, గ్రామీణ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ దిశగా పలు చర్యలు చేపడుతోంది. అందులో బతుకమ్మ పండుగ ప్రత్యేక స్థానం కలిగి ఉంది అని, ప్రతీ ఒక్కరూ ఈ పండుగను పర్యావరణ హితంగా, సమైక్యతతో జరుపుకోవాలి అని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛతాహి సేవ - 2025లో భాగంగా స్వచ్ఛోత్సవ్ - పక్షోత్సవాలు లో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ లో అధికారులతో కలిసి కలెక్టర్ సెల్ఫీ ఫోటో దిగారు. ఈ వేడుకలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలతా లేనినా, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మెప్మా పీడీ రాజేష్, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఐడిఓసి సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కేజీబీవీ వర్కర్ ల అరెస్టును ఖండించిన ఏదులాపురం గోపాలరావు




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- కేజీబీవీ వర్కర్లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు తీవ్రంగా ఖండించారు. గోపాలరావు మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)అనుబంధ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ అసోసియేషన్ కార్మికులు వారి డిమాండ్ ల సాధనలో భాగంగా ఈనెల 22 ఛలో కేజీబీవీ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం(ఎస్ పి డి)వద్ద ధర్నాను భగ్నం చేసేందుకు ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. శాంతియుతంగా తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులను ఉపయోగించి అడ్డుకోవడం హేయమైన చర్యని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కేజీబీవీ వర్కర్ లకు హామీలిచ్చిన కాంగ్రెస్ అధికారానికి వచ్చిన అనంతరం అప్రజాస్వామికంగా కార్మిక గొంతులు నొక్కాలని చూడడం అత్యంత దారుణమైన చర్యని ఆయన స్పష్టం చేసారు. ఎస్ పి డి కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు అనుమతినిచ్చిన పోలీసులు అక్రమ అరెస్టులకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. తమ సమస్యలను అధికారులకు వివరించేందుకు బయలుదేరిన కేజీబీవీ వర్కర్లను,టీయుసీఐ రాష్ట్ర నాయకులు గంగన్న, జగన్, నరసింహ,కేజీబీవీ రాష్ట్ర నాయకులు అరెస్టు చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని గోపాలరావు డిమాండ్ చేసారు.

# కొడిశాల వర్రె వరద ప్రవాహానికి ట్రాక్టర్ పల్టి



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కొడిశాల వర్రె వరద ప్రవాహానికి ఓ రైతు ట్రాక్టర్ వరదలో కొట్టుకపోయి పల్టీ కొట్టిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే...రాయపాడు ఆర్సి గుంపు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈశ్వరి చిన్న పాపయ్యలకు చెందిన ట్రాక్టర్ వ్యవసాయ పనుల నిమిత్తం తమ చేనులో జామాయిల్ మొక్కలు పెట్టడం కోసం ట్రాక్టర్లో కూలీలను తీసుకొని వెళ్లి చేను దగ్గరి నుంచి తిరిగి వస్తున్న క్రమంలో మార్గ మధ్యలో కొడిశాల వర్రె వరద ప్రవాహానికి కూలీలు దిగి సురక్షితంగా వర్రె దాటిన తర్వాత ట్రాక్టర్ వర్రెలో నుంచి దాటిస్తుండగా ప్రవాహానికి కొట్టుకుపోయి ట్రాక్టర్ పల్టి కొట్టింది.

# పెద్దమ్మ తల్లి దేవాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మొదటిరోజు సోమవారం పాల్వంచ మండలం కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి)లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కలిశస్థాపన పూజ, హెూమపూజలు, గోపూజలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు,దారా చిరంజీవి, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, సాంబయ్య, డిష్ నాగేశ్వరరావులి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు 34 శాతం లాభాల వాటా..

**-కాంట్రాక్టు కార్మికులకు రూ,5,500**
**-హర్షం వ్యక్తం చేసిన ఐఎన్టీయూసీ నాయకులు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి చరిత్రలో ఇది మరోసారి ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితంగా కార్మికులకు ఆనందం నింపే లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, సింగరేణి సంస్థ సీ అండ్ ఎం.డి, ఎన్ బలరాం నాయక్, డైరెక్టర్స్ సింగరేణి ఉద్యోగులందరికీ, డిఎల్ఆర్ కార్మికులందరికీ కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు అభినందనలు తెలియజేసారు. సింగరేణి కంపెనీ 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గాను లాభాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మొత్తం రూ 2360 కోట్ల లాభాల్లో 34% ను కార్మికులకు కేటాయించడం జరిగింది, సింగరేణి లోని పర్మనెంట్ ఉద్యోగులకు రూ 802.4 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కార్మికునికి సగటున రూ 1.95 లక్షలు అందనున్నాయి. కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా రూ 5,500 చొప్పున ఇవ్వనున్నారు,పెర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం రూ 819 కోట్లు చెల్లించనుంది.

# కార్మికులకు ఇచ్చే లాభాల్లో 50% పైగా కోత

**- మొత్తం రూ. 6394 కోట్ల లాభాలు గడిస్తే, కేవలం 2360 కోట్ల చెల్లింపు**
**- దసరా పండుగ పూట కార్మికులకు చేదు కబురు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ద్రోహమే చేసింది**
**- నమ్మి ఓటేసినందుకు సింగరేణి కార్మికులను నయ వంచన**
**- బిఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికుల సంక్షేమం..**
**- కాంగ్రెస్ పాలనలో ఘోరమైన సంక్షోభం**
**- టీ.బి.జి.కె.ఎస్. రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ .**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- నికర లాభాల్లో కోట్లలో 34% ను కార్మికులకు బోనస్ గా ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైందన్నారు. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పి కార్మికుల కడుపు మీద కొట్టి తీవ్ర నిరాశకు నెట్టారు. మొత్తం లాభం రూ 6394 కోట్ల నుండి కాకుండా, రూ 2360 కోట్ల నుండి బోనస్ చెల్లించడం దారుణమని ఆరోపించారు. పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి సింగరేణి కార్మికులను దారుణంగా మోసము చేశారు. ఇంకా గతడాది కూడా ఇదేవిధంగా మోసం చేసి, బోనస్ లో సుమారు 50% వాటా కోత విధించారు. మొత్తంగా సంస్థ గడించిన లాభాల ఆధారంగా ప్రతి ఏడాది కార్మికులకు ఇచ్చే బోనస్ ను కూడా బోగస్ చేసారు. లాభాల వాటలో నికర లాభం నుండి సుమారు 75% కోత విధిస్తూ కార్మికులకు చేసిన అన్యాయాన్ని తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎంతో శ్రమించి సంస్థకు మంచి ప్రాఫిట్ చూపించినందుకు డబుల్ వాటా సుమారు 5 లక్షలు వస్తుందన్న కార్మికుల ఆశలను అడియాశలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. గతంలో కేసీఆర్ సర్కారు ఎప్పుడైనా నికర లాభంలో కార్మికులకు వాటా ఇచ్చారు. కాంగ్రెస్ మాత్రం వచ్చిన లాభాన్ని మూడో వంతు పక్కన పెట్టి మిగిలిన ఒక వంతులో వాటా ఇవ్వడం దుర్మార్గం. గతేడాది సింగరేణి భవిష్యత్ ప్రణాళిక కోసమని పక్కన రూ.2,289 కోట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. ఇప్పుడు రూ 4034 కోట్ల సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారు! గత సంవత్సరం 33% ఇవ్వగా మిగిలిన 67% ఈ సంవత్సరం ఇస్తానన్న 34 శాతం మిగిలిన 66%తో ఏ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినంక ఒకే సంవత్సరంలో సింగరేణి సంస్థ అభివృద్ధికి అని రెండుసార్లు అమౌంట్ ని ఉంచుతున్నారు. కార్మికులకు హక్కుగా రావాల్సిన వాటా ఎవరి జేబులకు మళ్లిస్తున్నారని ప్రశ్నించారు. కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణం. కెసిఆర్ మార్గనిర్దేశనంలో తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకు పోయింది. కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారు. సమైక్య రాష్ట్రంలో 1998-99 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 11నుండి 16 శాతమే. అప్పుడున్న ప్రభుత్వాలు యూనియన్లు 12 సంవత్సరాలలో 6% మాత్రమే పెంచడం జరిగింది. కానీ టీబీజీకేఎస్ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 16% నుండి 32 శాతం వరకు పెంచడం జరిగింది 10 సంవత్సరాలలో 16% పెంచడం జరిగింది. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నికర లాభం నుండి సింగరేణి సంస్థ అభివృద్ధి గాని దాదాపు నాలుగు వేల కోట్లు పక్కన పెట్టడం జరిగింది మరి కార్మికులకు ఇస్తున్న 34% ఇవ్వగా మిగిలిన 66% సింగరేణి సంస్థ అభివృద్ధికే కదా స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎంతో ఉదారతతో వ్యవహరించి ఏ రాష్ట్రం ఏర్పడినప్పుడు లేని ఇంక్రిమెంట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే సింగరేణి కార్మికులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వడం జరిగింది సకల జనుల సమ్మె చేసి నష్టపోయిన జీతం సింగరేణి కార్మికులకు మరల ఇవ్వడం జరిగింది. 2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారు. లాభాల వాటాను 16 శాతం ఉన్నదానిని 32 శాతం వరకు పెంచిన ఘనత తెలంగాణ కేసీఆర్ కే దక్కుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ వెలుగు అందించే సింగరేణి కార్మికుల జీవితాల్లో చీకటి నింపే ప్రయత్నం చేస్తుంది. సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది. బిఆర్.ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లుగానే లాభాల్లో వాటా చెల్లించాలని, నికర లాభాలలో 34% బోనస్ గా ప్రకటించాలని వచ్చిన నికర లాభం నుండి 34% ఇస్తే సుమారుగా ప్రతి ఒక్క కార్మికునికి ఐదు లక్షల వరకు వస్తాయి. టీబీజీకేఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ఎంతో కీలకంగా ఉన్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే టీబీజీకేఎస్, బిఆర్.ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. కార్మికుల పక్షాన పోరాటం చేస్తుంది. దీనిలో భాగంగా రేపు అన్ని మైన్స్ ల మీద అన్ని డిపార్ట్మెంటులలో అన్ని ఆఫీసులలో నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేటిపిఎస్ 5, 6 దశలలో శరన్నవరాత్రుల ప్రారంభ వేడుకలు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- కేటిపిఎస్ -5,6 దశలలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ఉత్సవాలను ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా పూజా కార్యక్రమ నిర్వాహకులైన ఎస్ఈ 5వ స్టేజి టి.సత్యనారాయణ, ఎస్ఈ ,సిహెచ్ పి పి.కృష్ణ దంపతులను అలాగే ఎస్ఈ లు బి.శివరాం రెడ్డి, జి.వి ధర్మారావు, బి.మోక్షవీర్, డివై. సిసిఏ పి.రామా రావు, అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్ ,ఆర్ఐ కిరణ్ కార్మాగార ముఖ ద్వారం నుండి పూర్ణ కుంభ స్వాగతంతో తోడుకొని వచ్చి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, పూజా కాయాక్రమాన్ని ఘనంగా నిర్వహించటం జరిగినది. కార్యక్రమంలో కేటీపీస్ 5,6 దశలకు సంబందించిన సీనియర్ ఇంజనీర్లు, ఎస్ఏఓ లు, ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిసన్‌లు, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు నిలయం బతుకమ్మ పండుగ

**-కుటుంబ సమేతంగా పాల్గొన్న కూసన వీరభద్రం దంపతులు**



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం దంపతులు కుటుంబ సమేతంగా బతుకమ్మ పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు నిలయం బతుకమ్మ పండుగ అని ఆయన అన్నారు. అనంతరం స్థానిక మహిళలతో కలిసి అయన బతుకమ్మ ఆడారు . ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం దంపతులు, వారి కుమారుడు దంపతులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు 34శాతం లాభాలవాటా ప్రకటించిన యాజమాన్యం

**-హర్షం వ్యక్తం చేసిన ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి ఖాజా గౌస్**

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -సింగరేణి కార్మికులకు 2024-2025 ఆర్థిక సంవత్సరానికిగానూ 34శాతం లాభాలవాటా ప్రకటిస్తూ యాజమాన్యం ప్రకటించింది. ఈ నిర్ణయం పట్ల ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ కార్యదర్శి ఖాజా గౌస్ మొయినుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ..గత 33శాతం లాభాలవాట రావడంలో ఐఎన్టీయూసీ కృషిచేస్తే నేడు తమ విజ్ఞప్తి మేరకు యాజమాన్యం 34శాతం వాటా ప్రకటించిందని అన్నారు. గతంలో ఆనాడు 9శాతంగా ఉన్న లాభాలవాట ప్రతీయేట పెరుగుతూ నేడు 34శాతానికి చేరుకుందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా గతఏడాది సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5వేల బోనస్ ఐఎన్టీయూసీ సాధించిందని ఈ ఏడాది సైతం వారికి కాస్త అదనంగా రూ5500లు యాజమాన్యం అందించనుందని వివరించారు. యాజమాన్యం నిర్ణయంతో శాశ్వత ఉద్యోగులకు సగటున రూ 1.95లక్షలు అందనుందనీ ఈ ప్రకారం రూ.802 కోట్లను శాశ్వత కార్మికులను అందజేయనుందనీ అదేవిధంగా కాంట్రాక్టు కార్మికుల కోసం రూ 17కోట్లను బోనస్ గా ఇవ్వనుందని మొత్తంగా రూ 819కోట్లను సింగరేణి యాజమాన్యం ఈఏడాది కార్మికల కోసం వెచ్చిననుందని ఖాజా గౌస్ తెలిపారు. సింగరేణి ఈ నిర్ణయంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రతిఎడది బోనస్ పెంచుతూ కార్మికుల కష్టానికి ప్రతిఫలం అందిస్తూ వస్తుందని ఇది నిజంగా హర్షణీయమని కార్మికనేత ఖాజా గౌస్ మొయినుద్దీన్ పేర్కొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించిన సింగరేణి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

- కేవలం 5500 లాభాల వాటా ఇచ్చి చేతులు దులుపుకోవడం కాంట్రాక్ట్ కార్మికులను దగా చేయడమే
- ఒక్క మాట కూడా ప్రస్తావించని గుర్తింపు సంఘం
- కందగట్ల సురేందర్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా భవన్ లో నిర్వహించిన సింగరేణి గని కార్మికులకు లాభాల వాటా విషయములో 41 వేలమంది పర్మనెంట్ కార్మికులు పనిచేస్తుండగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల విషయంలో ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘము పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా వారి సమస్యను అసలు ప్రస్తావనే లేకుండా విస్మరించడం పట్ల, ఎంగిలి మెతుకుల్లాగా కేవలం రూ 5500ల వాటాను ప్రకటించడము పట్ల తీవ్ర అభ్యంతరాన్ని నిరసనను తెలియజేస్తున్నమని సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు), గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ (జి.ఎల్.బి.కె.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ పేర్కొన్నారు.ఈ చర్య కాంట్రాక్ట్ కార్మికులను నిలువునా దగా చేయడమే అని తెలియజేస్తున్నాం. రూ 6394 కోట్ల వాస్తవిక లాభాల నుండి వాటా ఇవ్వకుండా కేవలం రూ 2360 కోట్ల లాభాల నుండి వాటాను ఇచ్చిరూ 819 కోట్లను కార్మికులకు వాటాగా చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం లో ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం మిగతా రూ 4 వేల కోట్లకు పైగా కార్మికుల సొమ్ము ఏ దారివైపు మళ్ళిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 18 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడం పట్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తిని తెలియజేస్తున్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన జేఏసీ ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఇలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకొని, వీరికి అతి తక్కువ వేతనాలు ఇచ్చి తద్వారా వచ్చిన లాభాల నుండి వీరికి ఆశించిన స్థాయిలో వాటా లేకపోవడం వీరిని తీవ్ర వివక్షతకు గురి చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలు పండుగ జరుపుకోవాలని కనీసం అడ్వాన్స్ ఇచ్చే దుస్థితి కూడా సింగరేణిలో లేదు. లాభాల్లో వాటా రూ 5500లు బోనస్ ఇవ్వడం సింగరేణి యాజమాన్యం ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనం. కాంట్రాక్ట్ కార్మికులంతా ప్రభుత్వాల, యాజమాన్యాల దయాదాక్షిణ్యాల మీద హక్కులు వస్తాయని భ్రమలు పడకుండా పోరాటమే ఏకైక మార్గంగా, పోరాటాల ద్వారానే హక్కులు వస్తాయని గత చరిత్రను నెమర వేసుకొని భవిష్యత్తు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.సోమవారం సింగరేణి లోని కార్మికుల సమస్యలైన వాస్తవ లాభల్లో 35%వాటా ఇవ్వాలని, స్వంత ఇంటి పథకం అమలు చేయాలనీ, మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలనీ అందరిని ఆన్ ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా త్వరగా ఇచ్చేట్లు ఆదేశాలి వ్వాలని తెలిపారు. ఇన్కమ్ టాక్స్ విషయంలో పెర్క్యూస్ పై రికవరీ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలన్నారు. నూతన బొగ్గుగనులు వచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి, కోయగూడెం -3,సత్తుపల్లి -3,తాడిచర్ల -2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు నిర్ణయం తీసుకోని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రులు



పినపాక,సూర్య (మేజర్ న్యూస్)–శరన్నవరాత్రులు పినపాక మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పినపాక మండలం ఈ బయ్యారం గ్రామం పోతురెడ్డిపల్లి లో, జానంపేట కొత్త గుంపు గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలు అక్టోబర్ 2, 2025న విజయదశమితో ముగుస్తాయని ఈ బయ్యారం గ్రామంలో ఆలయ అర్చకులు అంబటిపూడి ప్రసాద్ శర్మ, జానంపేట గ్రామంలో పెద్దా చార్యులు తెలియజేశారు.ఈ తొమ్మిది రోజుల పండుగలో, భక్తులు దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలైన నవదుర్గలను పూజిస్తారన్నారు.మొదటి రోజు శైలపుత్రిని గా అమ్మవారు పూజలు అందుకుందని తెలిపారు. ఈ నవరాత్రులు దుర్గామాత అనుగ్రహాన్ని పొందడానికి, ఆచారాలు పాటించడానికి, దేవతకు ఆశీర్వాదం పొందడానికి ఒక పవిత్రమైన సమయం అన్నారు.

## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

–నాగా సీతారాములును ఘనంగా సత్కరించిన నాయకులు



సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)– గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సుజాతనగర్ లోని వారి నివాసంలో సోమవారం పాల్వంచ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు బాణోత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామునాయక్, లాలు నాయక్, తులసీరాం నాయక్, టెలికం సభ్యులు బోదాస్ కనకరాజు, సీనియర్ నాయకులు కున్సోత్ కిషన్, మంగీలాల్, చంటి, రాజు, కళ్యాణ్, రత్నాకర్‌లు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ సేవా కార్యక్రమాలు చేస్తు అందరివాడిగా పేరున్న నాగా సీతా రాములు ప్రజల అవసరాలను గుర్తించి, స్పందించి, అందించే సేవ చేయడంలో మరింతగా ముందుకు సాగాలని కోరారు.



## భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవం

–తొలి రోజు బాలత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–మండలంలోని గ్రామాల్లో దుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు ఘనంగా ప్రాంభమైయాయి.సోమవారం మేళ తాళాలు,డీజే పాటలు,కోలాటాల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రధాన ఆలయాలు,గ్రామ కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో దుర్గాదేవి అమ్మవారి ప్రతిమలను ప్రతిష్టించారు.తొలిరోజు భక్తులు తిలకించేందుకు అమ్మవారిని బాలా త్రిపుర దేవిగా అర్చకులు అలంకరించారు.గ్రామాల్లో దేవి శరన్నవరాత్రుల మహోత్సవానికి అమ్మవార్ల విగ్రహాలను అందించిన విగ్రహ దాతలు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల దుర్గాదేవి నవరాత్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

–విలువైన వస్తువులను జాగ్రత్తగా పడండి
–సీఐ గూడా అశోక్ రెడ్డి




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– దసరా పండుగ సందర్భంగా సెలవుల్లో ఇతర ప్రాంతాలకు, తమ సొంత గ్రామాలకు, వెళ్లేటప్పుడు ప్రజలు తమ విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకొని వెళ్లాలని అశ్వాపురం సిఐ గూడ అశోక్ రెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలి.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి.సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి ఆయన అన్నారు. అదేవిధంగా ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచడం వల్ల దొంగలు చోరీకి ప్రయత్నం చేయకుండా ఉంటుందని అన్నారు.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. తప్పకుండా పోలీసు సూచనలను పాటిస్తే దొంగతనాలను సులభం అవుతుందని చేయ తెలియజేశారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం

-కాంట్రాక్ట్ కార్మికులకు పదివేల బోనస్ ప్రకటించాలి
-పిఏస్ సి డబ్ల్యుయూ . టియూసిఐ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పి సతీష్




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని పిఏస్ సి డబ్ల్యుయూ టియూసిఐ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పి సతీష్ విమర్శించారు.సోమవారం కొత్తగూడెంలో జరిగిన రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో సుమారు దశబ్దకాలానికి పైగా వివిధ విభాగాల్లో 30 వేల మంది కాంటాక్ట్ కార్మికులు వివిధ డిపార్ట్మెంట్లలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. సంస్థ లాభాలు రావడానికి వీరి శ్రమ ప్రత్యక్షంగా పరోక్షంగా ఉందని యావత్ యాజమాన్యం కార్మికలోకం ఒప్పుకున్నది. కానీ 30 వేల మంది కార్మికులను దగా చేస్తూ కార్మికులను చులకనగా చూస్తూ రూ 500 లు పెంచడం అంటే ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితి మరి ఎక్కడ ఉండదని పీఏస్ డబ్ల్యు టియుసిఐ కొత్తగూడెం రీజియన్ సెక్రెటరీ పెద్ద బోయిన సతీష్ రాష్ట్ర ప్రభుత్వంపై సింగరేణి యాజమాన్యం పై మండిపడ్డారు. ఇది సింగరేణిలో ఉన్న 30 వేల మంది కార్మికులు వారి కుటుంబాలను ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత చులకనగా చూసిందనడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. ఆనాటి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించడానికి ఈ కార్మికుల ఓట్లు వేయించుకున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు అనేక వాగ్దానాలు ఇచ్చి కాంట్రాక్టు కార్మికులకు సౌకర్యాలు కల్పిస్తాం వారికి వేతనాలు పెంచుతాం అని మాటల చెప్పిన రేవంత్ రెడ్డి సింగరేణి వార్షిక లాభాల బోనస్ ప్రకటించడంలో గత సంవత్సరం 5000 ప్రకటించిన ప్రభుత్వం కనీసం ఈ సంవత్సరం పదివేలు ప్రకటించిందని అనుకున్నప్పటికీ అదనంగా 500 లు మాత్రమే ప్రకటి ంచి కార్మికులను మోసం చేసిందన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలు మనుషులుగారా వారికి పండగలు ఉండవా ఎందుకు మరి ఈ కార్మికులను అంత చులకనగా చూస్తున్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా కూడా మధ్యతరగతి కుటుంబాల వారే బడుగు బలహీన వర్గాల వారు అందుకేనా వీరుపై చులకన చూపని అంటున్నాము. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కూడా నోరు మెదపకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని వారన్నారు.ఇప్పటికైనా వెంటనే దీన్ని పునర ఆలోచన చేసి తక్షణమే రూ 10వేలు ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో రీజియన్ అధ్యక్షులు ఏ శరత్. జాన్ సంజీవరెడ్డి. రమేష్. షఫీ తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీం కాలనీవాసుల పాదయాత్రకు ఆవాజ్, సేవ్ కొత్తగూడెం, కార్పొరేషన్ సంపూర్ణ మద్దతు

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- సిపిఎం పట్టణ కమిటీ చేపట్టిన కొమరం భీం కాలనీవాసుల పాదయాత్రకు ఆవాజ్, సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ సంపూర్ణ మద్దతు గా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, కొత్తగూడెం జిల్లా మాజీ కార్యదర్శి అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లకు పూలమాలలు వేసి ఆవాజ్ నాయకులు జలాల్ స్వాగతం పలికారు. కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండల పరిధిలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతంలో సుమారు ఐదు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదలకు ప్రభుత్వం స్థల హక్కు పత్రము, వారి ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు మంజూరు చేయాలని ఈనెల 22న సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వాసుల పాదయాత్ర సంపూర్ణ మనకు తెలిపి పాదయాత్రలో ఆవాజ్ పట్టణ కార్యదర్శి, సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్ జలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలాల్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వేసుకొని బతుకుతున్న వారికి ప్రభుత్వం గుర్తించడంలో వైఫల్యం చెందుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి స్థలం ఇల్లు ఇస్తామని ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని పోరాటాలు చేసిన పాలకులకు చీమకుట్టినట్లుగా కూడా ఉండటం లేదని వారు అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతిని తక్షణమే కొమరం భీం కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని ఆయన ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు.



## ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రులు

పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-శరన్నవరాత్రులు పినపాక మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పినపాక మండలం ఈ బయ్యారం గ్రామం పోతురెడ్డిపల్లి లో, జానంపేట కొత్త గుంపు గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు అక్టోబర్ 2, 2025న విజయదశమితో ముగుస్తాయని ఈ బయ్యారం గ్రామంలో ఆలయ అర్చకులు అంబటిపూడి ప్రసాద్ శర్మ, జానంపేట గ్రామంలో పెద్దా చార్యులు తెలియజేశారు. ఈ తొమ్మిది రోజుల పండుగలో, భక్తులు దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలైన నవదుర్గలను పూజిస్తారన్నారు.మొదటి రోజు శైలపుత్రిని గా అమ్మవారు పూజలు అందుకుందని తెలిపారు. ఈ నవరాత్రులు దుర్గామాత అనుగ్రహాన్ని పొందడానికి, ఆచారాలు పాటించడానికి, దేవతకు ఆశీర్వాదం పొందడానికి ఒక పవిత్రమైన సమయం అన్నారు.

## గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

-నాగా సీతారాములును ఘనంగా సత్కరించిన నాయకులు

సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)- గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు ను సుజాతనగర్ లోని వారి నివాసంలో సోమవారం పాల్వంచ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు బాణోత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాముునాయక్, లాలు నాయక్, తులసీరాం నాయక్, టెలికం సభ్యులు బోదాస్ కనకరాజు, సీనియర్ నాయకులు కున్సోత్ కిషన్, మంగీలాల్, చంటి, రాజు, కళ్యాణ్, రత్నాకర్లు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ సేవా కార్యక్రమాలు చేస్తు అందరివాడిగా పేరున్న నాగా సీతా రాములు ప్రజల అవసరాలను గుర్తించి, స్పందించి, అందించే సేవ చేయడంలో మరింతగా ముందుకు సాగాలని కోరారు.

## మహిళల ఆర్థిక సాధికారికత కోసమే కుట్టు మిషన్లు పంపిణీ

-స్వరాజ్య కంపెనీ డైరెక్టర్ దీకొండదుశంత్



అళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఆళ్లపల్లి మండల పరిధిలోని ముత్తాపురం గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, కాంగ్రెస్ నాయకులు ఊకే ఎర్రయ్య,పూసం బాబు, కంపెనీ డైరెక్టర్ దీకొండదుశంత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ స్వరాజ్య కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ దీకొండ దుశ్యంత్ కుమార్ మాట్లాడుతూ మా సమస్త ప్రధాన లక్ష్యం గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత అందులో భాగంగా మహిళలకు సబ్సిడీ రేటుతో కుట్టు యంత్రాలను అందించడం జరుగుతోంది. అదేవిధంగా 30 రోజులపాటు ఉచిత శిక్షణ,శిక్షణ అనంతరం సర్టిఫికెట్,మార్కెట్ లింకేజీ, చివరకు 100% ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రణాళిక రూపొందించాం అన్నారు. ఈ గ్రామంలోనే శిక్షణ కేంద్రాన్ని తుది నిర్ణయం తీసుకున్నాం. రాబోయే కొన్ని రోజుల్లోనే శిక్షణ తరగతులుప్రారంభమవుతాయని ప్రతి మహిళ ఆర్థికంగా బలపడటం ద్వారా కుటుంబం బలపడుతుంది,అదే సమాజ అభివృద్ధికి మార్గం అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సమస్త సిబ్బంది, ఫీల్డ్ కోఆర్డినేటర్లు బట్టు బాబురావు,రెగల్ల రవి, తోలం లక్ష్మీనారాయణ, పెనక శివ, పెండకట్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేగా కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- దసరా పండుగను పురస్కరించుకుని ఆళ్లపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేగా కప్ క్రికెట్ టోర్నమెంట్ వేడుకలను సోమవారం మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, జడ్పీటీసి కొమరం హనుమంతరావు, తహసిల్దార్ అనూష చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోఆపరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఆదాం, ఆరిఫ్,పొదిల రాము, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనను విజయవంతం చేయండి..

-సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని బట్టుపల్లి గ్రామ పంచాయతీ రైతువేదికలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా సాయంత్రం 3 గంటలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు,పత్రిక మిత్రులు అభిమానులు, తదితరులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.